వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
గురువారం 18, ఆగష్టు 2022 16 పేజీలు

# పకడ్బంధీగా హరితహారం నిర్వహించాలి

- రాష్ట్ర అటవీశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి



2వ పేజీలో...

# అమాయకత్వమే.. ఆసరా

2 లో..

పెరుగుతున్న సైబర్ నేరాలు

సెల్‌ఫోన్లకు నకిలీ లింకులు పంపి మోసాలు

జిల్లా వ్యాప్తంగా వందల సంఖ్యలో బాధితులు

ఆధార్, బ్యాంకు వివరాలు ఎవరికీ చెప్పవద్దంటున్న అధికారులు

క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్న మోసపోతున్నా ప్రజలు

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

రోజురోజుకూ సాంకేతికత పెరుగుతోంది. సైబర్ నేరాలు సైతం అదే స్థాయిలో అధికమవుతున్నాయి. స్మార్ట్‌ఫోన్ల వినియోగం విరివిగా అందుబాటులోకి రావడంతో నిత్యం ఏదో ఒక యాప్ డౌన్‌లోడ్ చేసుకోవడం అలవాటుగా మారింది. ప్రజల అమాయకత్వం, అత్యాశను ఆసరాగా చేసుకుంటున్న సైబర్ నేరగాళ్లు రోజుకో రకంగా దోచుకుంటున్నారు. బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పి ఏటిఎం కార్డుల నెంబర్లు, ఇతర వివరాలు అడుగుతున్నారు. మీకు పర్సనల్ లోన్ అప్రూవ్ అయ్యింది. కొన్ని వివరాలు చెబితే రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు





# కారు Vs కమలం

- బండి పాదయాత్రతో పరస్పర దాడులు, మాటల యుద్ధం
- పాలకుర్తి టు పరకాలకు పాకిన జగడం
- వేడెక్కిన రాజకీయం

ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేపట్టిన ప్రజా సంగ్రామ పాదయాత్ర ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో సాగుతున్న నేపథ్యంలో కారు, కమలం పార్టీల మధ్య కయ్యం షురువైంది. ఇరుపార్టీల కార్యకర్తల పరస్పర దాడులు, మాటల యుద్ధం ఆరోపణలతో జిల్లా మొత్తం ఒక్కసారిగా రాజకీయ వేడెక్కింది. పాలకుర్తి నుండి బండి పాదయాత్ర ప్రారంభమైన జగడం పరకాల నియోజక వర్గానికి పాకింది.

2 లో..



2 లో..

# బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

మునుగోడులో గెలిచేది మేమే..

ఆపడం ఎవరితరం కాదు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

లింగాలఘణపురం, ఆగస్టు17, ప్రభాతవార్త:

కోవర్టు రాజకీయాలకు మునుగోడు ప్రజలు బుద్ధిచెప్తారని బండిసంజయ్ అన్నారు. జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం కిష్టగూడెంలో బీజేపీ పదాధి కారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండిసంజయ్ మాట్లాడుతూ బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారని, మునుగోడులో కాంగ్రెస్





# రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి దయాకర్‌రావు



8 లో..

# ముఖ్యమంత్రి.. హామిని నిలబెట్టుకోవాలి

మల్లంపల్లి మండలం చేయాలి : భట్టి విక్రమార్క

అధికార పార్టీ నాయకులకు ఎన్నికలప్పుడే మల్లంపల్లి గుర్తొస్తుందా: ఎమ్మెల్యే సీతక్క

రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు



2వ పేజీలో...

# కారు వర్సెస్ కమలం

(మొదటి పేజీ తరువాయి..)

2023 అసెంబ్లీ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా చేసుకుని బిజెపి, టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు వ్యూహారచనలతో ఏడాదికి ముందే ప్రజా క్షేత్రంలోకి వెళ్లి ప్రచారం మొదలుపెట్టాయి. అప్పుడే ఎన్నికల వాతావరణం కానవస్తుంది. కాగా కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీలు వ్యూహాత్మకంగానే గల్లీలో లొల్లి డిల్లీలో దోర్తి అన్న ఆరోపణలు సైతం కేంద్ర రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఇరుపార్టీలు ప్రతిపక్షం పార్టీలైన కాంగ్రెస్, ఇతర పార్టీల ద్వారా ఎదుర్కొంటున్న విషయం విదితమే. సిఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన ప్రభుత్వ పథకాలతో మూడవ సారి ముచ్చటగా అధికారం చేపట్టే దిశగా సూచనలు జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలు తమ తమ నియోజిక వర్గాలలో అభివృద్ధి కార్యక్రమాలలో బిజీబిజీగా కలియతిరుగుతున్నారు. కాగా నాడు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో గత ఎనిమిదేళ్ల కేసీఆర్ పరిపాలనలో జిల్లాలోని ఎమ్మెల్యేల ఒంటెద్దు పోకడలు, అసలు సిసలైన ఉద్యమ కార్యకర్తలను విస్మరించడం, కొందరి ఎమ్మెల్యేల భూకబ్జాలు, సెటిల్మెంట్లతో పాటు ఉద్యమ సమయంలో కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవరకపోవడంతో వస్తున్న ప్రజా వ్యతిరేకతను తమ ఖాతాలో వేసుకోవడానికి అటు బిజెపి, కాంగ్రెస్, బిఎస్పీ, ఇరత ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ప్రభుత్వ విధానాన్ని ఎండగడ్డుటకు ఎవరి తరహాలో వారు వ్యూహ రచన చేస్తున్నారు. కాగా కాంగ్రెస్ పార్టీ మాత్రం బిజెపి, టీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని, తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి పక్కదోవ పట్టించటానికి ప్రయత్నం చేస్తూ కాంగ్రెస్‌ను బలహీన పర్చడానికి కుట్రలు పన్నుతున్నాయని జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రభాతవార్తకు తెలిపారు. కాగా పరకాల నియోజక వర్గ కేంద్రంలో పాలకుర్తిలో ప్రారంభమైన టీఆర్ఎస్, బిజెపి పార్టీల జగడం కాస్తా మండలంలోని పరకాల నియోజక వర్గానికి చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాశం గురుప్రసాద్‌పై మంగళవారం టీఆర్ఎస్ కార్యకర్తలు, ఎమ్మెల్యే అనుచరులు ద్విచక్రవాహనంపై వెళుతున్న కాశంపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. దీంతో బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున పరకాలలో దాడికి నిరసనగా ధర్నా కార్యక్రమం చేపట్టారు. దీంతో జిల్లాలో ఇరుపార్టీల మధ్య రాజకీయ వేడి రగులుతోంది.

# అమాయకత్వమే ఆసరా..

(మొదటి పేజీ తరువాయి..)

మీ ఖాతాలో జమ అవుతాయని నమ్మబలుకుతున్నారు. లేదంటే లాటరీలో మీరు బహుమతులు గెలుచుకున్నారని, బహుమతులకు ఎంపికయ్యారని మాయచేసి బ్యాంకు ఖాతాలలో నగదును ఖాళీ చేస్తున్నారు. ఫేస్‌బుక్, వాట్సాప్ తదితర సామాజిక మాద్యమాల్లో చురుకుగా ఉన్నవారిని తేలికగా ప్రలోభపెడుతున్నారు. వీరి వలలో పడిన వారు ఆర్థికంగా నష్టపోయి మానసికంగా కుంగిపోతున్నారు.

### నకిలీ మెసేజ్‌లతో డబ్బులు నొక్కేస్తున్న వైనం

ఇటీవల కాలంలో సెల్‌ఫోన్ నెంబర్‌కు ఆధార్‌తో పాటు బ్యాంకు ఖాతాలు, భూముల వివరాలు, ఉద్యోగ సమాచారం వంటివాటిని అనుసంధానం చేస్తూ లావాదేవీలు చేస్తున్నారు. దీంతో నేరగాళ్ల పని సులువవుతోంది. ఏదో రకంగా ఫోన్ నెంబర్‌ను సేకరించి దానికి ఉన్న యూపిఐ ఐడిని తెలుసుకోవడానికి అనేక రకాల లింక్‌లను సృష్టిస్తున్నారు. అమాయకంగా నొక్కితే ఖాతాలోని డబ్బు సులువుగా నొక్కేస్తున్నారు సైబర్ కేటుగాళ్లు.. వారు తయారు చేసిన ప్రోగ్రామింగ్ యాప్ నుంచి బ్యాంకు ఖాతా నిలిచిపోయిందని గూగుల్‌పే, ఫోన్‌పే ఇకపై వాడలేరని లేదంటే పర్సనల్ లోన్ మీ నెంబర్‌కు అప్రూవల్ అయ్యిందని, కంపెనీ డీలర్‌షిప్ కల్పిస్తామని, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఇలా పలు సంధర్భాల్లో యాప్‌లను పరిశీలిస్తున్న వారిని ఎంచుకుంటూ మోసాలకు పాల్పడుతున్నారు. సెల్‌ఫోన్‌లకు వచ్చిన మెసేజ్‌లు నకిలీవో, ఒర్జినల్‌లో తెలియక ప్రజలు కంగారులో సదరు మెసేజ్ లింకును నొక్కగానే వారి ఖాతాలో నుంచి డబ్బులు కాజేస్తున్నారు.

### వందల్లో బాధితులు

సైబర్ నేరగాళ్ల వలకు చిక్కి మోసపోయిన బాధితులు జిల్లాలో చాలా మంది ఉన్నారు. ఈ రెండు మూడు నెలల్లోనే వందల సంఖ్యలో అమాయక ప్రజలు మోసపోయారు. ముఖ్యంగా పట్టణ కేంద్రంలో టెక్నాలజీ తెలిసినప్పటికీ సెల్‌ఫోన్‌లో జరిగే మోసాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్న వారు సైతం సైబర్ బురిడికి గురవుతున్నారు. కేవలం తమ ఇబ్బందులను గట్టెక్కేందుకు సైబర్ నేరగాళ్లు విసురుతున్న వలలో చిక్కి డబ్బులను పోగొట్టుకుని మానసికంగా ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో నెలల వ్యవధిలోనే అనేక రకాలుగా సైబర్ నేరగాళ్ల గాలానికి చిక్కి లక్షలాది రూపాయలు పోగొట్టుకున్న వారున్నారు..ఈ క్రమంలో పోలీస్ యంత్రాంగం సైబర్ మోసాలపై అవగాహనతో పాటు అప్రమత్తం చేస్తున్నారు. పాఠశాలలు, కళాశాలతో పాటు యువతకు అవగాహన కల్పిస్తున్నారు. ఆధార్, బ్యాంకు వివరాలు ఎవరికీ చెప్పవద్దని సూచిస్తున్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించేలా క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు.

# బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

(మొదటి పేజీ తరువాయి..)

టీఆర్ఎస్ ఓట్లు బీజేపీకే పడతాయని, ఎవరెన్ని హామీలు గుప్పించినా ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా మునుగోడు ఉప ఎన్నికల్లో ఎగిరేది కాషాయ జెండాయేనని బండిసంజయ్ అన్నారు. రాజగోపాల్‌రెడ్డి తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని, ప్రజలమీద నమ్మకంతో రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారన్నారు. మునుగోడు ఎన్నిక రాజగోపాల్‌రెడ్డి కోసం కాదని తెలంగాణ భవిష్యత్ తెలిపే ఎన్నిక అన్నారు. రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతో మునుగోడుకు నిధులు విడుదల చేస్తున్నారని తెలిపారు. హుజురాబాద్ గెలుపుతో కేసీఆర్ అహంకారం కొంచెం తగ్గిందన్న ఆయన మునుగోడు గెలుపుతో మొత్తం బద్దలవుతుందన్నారు. సీఎం కేసీఆర్ సభకు వేయ్యిరూపాయలు ఇచ్చి ప్రజలను తెచ్చుకోవాల్సిన దుస్థితి వచ్చిందని బండిసంజయ్ ఆరోపించారు. 21న మునుగోడులో జరిగే అమిత్‌షా సభకు ప్రజలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. దుబ్బాక, హుజురాబాద్‌లో కాంగ్రెస్ శ్రేణులు బీజేపీకి ఓటేశారని, మునుగోడులోనూ కాంగ్రెస్, టీఆర్ఎస్ ఓటు ్ల బీజేపీకే పడతాయని చెప్పారు. కాంగ్రెస్‌పార్టీ మునిగిపోయే నావలాంటిదని ఎద్దేవా చేశారు. ప్రజలు తనను మళ్లీ గెలిపిస్తారన్న నమ్మకంతోనే రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారని పేర్కొన్నారు. ఇన్నాళ్లు మునుగోడు నియోజకవర్గాన్ని పట్టించుకోని సీఎం కేసీఆర్ ఉప ఎన్నిక వల్లే నిధుల విడుదల మొదలుపెట్టారని ఆరోపించారు. తెలంగాణలో కేసీఆర్ కుటుంబ పాలనకు స్వస్తిపలికే సమయం ఆసన్నమైందని, డబుల్ ఇంజన్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. మునుగోడులో రాజగోపాల్‌రెడ్డిని గెలిపించుకుని బీజేపీ బలాన్నిపెంచుకుంటామని, ఇదే తరహాలో అసెంబ్లీ ఎన్నికల్లోనూ గెలిచి బీజేపీని అధికారంలోకి తీసుకొస్తామని ధీమా వ్యక్తంచేశారు.

# పకడ్బంధీగా హరితహారం నిర్వహించాలి

## - రాష్ట్ర అటవీశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 21 హరితాహారం కార్యక్రమాన్ని పకడ్బంధీగా హరితాహారం నిర్వహించాలని రాష్ట్ర అటవీశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం హరితాహారం నిర్వహణపై టెలీకాన్ఫరెన్స్‌లో అటవీ శాఖ స్పెషల్ పీఎస్ శాంతాకుమారితో మంత్రి మాట్లాడుతూ స్వతంత్ర వజ్రోత్సవాలలో భాగంగా ప్రతి జిల్లా హరితాహార లక్ష్యాలను పూర్తి చేయడంతో రాష్ట్రంలో 7.7 శాతానికి పచ్చదనం పెరిగిందని, ఈ నెల 21న జరుగు హరితాహారంలో మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ఉపాధి హామీ పథకం కింద పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. వజ్రోత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా తీసుకొని పెద్ద ఎత్తున మొక్కలు నాటాలన్నారు. 8వ విడత హరితాహార కార్యక్రమం కింద ఇల్లాలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లలో మున్సిపాలిటీలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలన్నారు. తెలంగాణకు హరితాహారం క్రింద రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 240 కోట్లకు పైగా మొక్కలు నాటాలన్నారు. పంచాయితీ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయడం వలన తెలంగాణ పచ్చదనంగా మారిందన్నారు. ఆగస్టు 21న ప్రతి గ్రామ పంచాయితీ మున్సిపల్ వార్డులో మొక్కలు నాటేందుకు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రస్తుత సంవత్సరంలో 19.84 కోట్ల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్ధేశించుకున్నామని, ఇప్పటివరకు ముండంతుల పనులు పూర్తిచేసామన్నారు. కాన్ఫరెన్సులో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 25.46 లక్షల మొక్కలు నాటే లక్ష్యానికి గాను ఇప్పటివరకు 20.33 లక్షల మొక్కలు నాటామన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక కమీషనర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఎఫ్ఓ నాగభూషణం, డీఆర్డీవో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్, డిపిఓ జగదీశ్వర్, అధికారులు సాంబశివరావు, పరకాల కమీషనర్ శేషు, ఉద్యానవన, సంబంధిత శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి హామిని నిలబెట్టుకోవాలి

ములుగు, ఆగష్టు 17, ప్రభాతవార్త

మల్లంపల్లి మండల సాధన సమితి ఆధ్వర్యంలో 22 రోజులుగా చేస్తున్న రిలే నిరహార దీక్షకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు బట్టి విక్రమార్క, సీతక్క, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్వేష్‌రెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ఆకాంక్ష, అభివృద్ధి మేరకు మండల ఏర్పాటు చేయాల్సి ఉందేనని, మల్లంపల్లి మండలం చేస్తామని కేసీఆర్ 2018 నవంబర్ అసెంబ్లీ ఎన్నికల్లో ములుగు వచ్చిన సందర్భంగా ములుగు జిల్లాతో పాటుగా మల్లంపల్లి మండలం ప్రకటించి, ఇప్పటి వరకు మల్లంపల్లి మండలం చేయలేదన్నారు. ఇప్పటికైనా మల్లంపల్లి మండలం చేయాలని వారు డిమాండ్ చేశారు.మండలం అయ్యే వరకు పోరాటం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నల్లెల కుమారస్వామితో పాటు అనుబంధ సంఘాల నాయకులు,వివిధ మండలాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి దారుణ హత్య

జనగామ, ఆగస్టు17, ప్రభాతవార్త:

జనగామ జిల్లాలో దారుణం.. జిల్లాకేంద్రంలో మంగళవారం అర్ధరాత్రి దారుణహత్య జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. జనగామ పట్టణంలోని దీప్తి ఇంజనీరింగ్ వర్క్స్ మేనేజర్‌గా పనిచేసే పగడాల సందీప్ జనగామలోని మూలబాయికి చెందిన పకీర్‌సురేష్(36)ను హన్మకొండకు వెళ్లే రోడ్డుపై గొంతుకోసి విచక్షణ రహితంగా పొడిచి చంపి పోలీసులకు లొంగిపోయినట్లు తెలిపారు. తన స్నేహితుల సమూహంలో సందీప్ సోదరుడితో భార్య అక్రమ సంబంధం పెట్టుకుందని పుకార్లు చేస్తున్నాడనే నెపంతో సురేష్‌ను హత్యచేయాలని నిర్ణయించుకుని మంగళవారం రాత్రి వారుపనిచేసే ప్రదేశానికి సమీపంలో రోడ్డుపైకి తీసుకెళ్లి మద్యంసేవించిన అనంతరం పలుచోట్ల కత్తితో పొడిచి హత్యచేసినట్లు నిందితులు ఒప్పుకోవడంతో కేసునమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు.

# రక్తదాతలు ప్రాణదాతలతో సమానం

## - జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** ఆపత్కాల సమయంలో రక్తం అవసరమయ్యేవారికి రక్తాన్ని అందించే వారు ప్రాణదాతలతో సమానమని జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ అన్నారు. స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా బుధవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సేవ్ ది లైఫ్ ఫౌండేషన్, రెడ్ క్రాస్ సొసైటీ ఆద్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, సిపి సత్యనారాయణలతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయిన సంధర్భంగా భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలను ఆగస్టు 8 నుంచి 22వ తేదీ వరకు ప్రతి రోజు ఒక ప్రత్యేక కార్యక్రమం రూపంలో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. పేర్కొన్నారు. ఈ సంధర్భంగా ఈ రోజు జిల్లా ప్రధాన ఆసుపత్రిలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో లేకపోవడంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, సిపి సత్యనారాయణ, డిఎంహెచ్‌వో డాక్టర్ జువేరియా, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రత్నమాల, ఆర్ఎంవో డాక్టర్ జ్యోతి, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వరరావు, ఆసుపత్రి డాక్టర్లు తదితరులున్నారు.

# రక్తదాతలు ప్రాణదాలతో సమానం

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఆరోగ్యకరంగా ఉన్నవారు రక్తదానం చేయాలని, ఆపత్కాల సమయంలో రక్తం అవసరమయ్యే వారి కొరకు రక్తాన్ని అందించే వారు ప్రాణదాలతో సమానమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా బుధవారం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డితో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ప్రతీ నియోజక వర్గ పరిధిలో 75 మంది రక్తదాతలు పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నా మని, ప్రస్తుతం బ్లడ్ బ్యాంక్ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రక్తం సేకరిస్తున్నామని, అదనంగా వస్తున్న వారి నుంచి ప్రతిజ్ఞ చేయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

# జిల్లా జైలులో రక్తదాన కార్యక్రమం

కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:

స్వాతంత్ర్య వజ్రోత్సవాల వేడుకల్లో భాగంగా కరీంనగర్ జిల్లా జైలులో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా జైలు సిబ్బంది రక్తదానం చేశారు. ముఖ్య అతిథులుగా కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ జి.సునీత హాజరై మాట్లాడారు. రక్తదాతలు ప్రాణదాతలుగా నిలుస్తారన్నారు. కార్యక్రమంలో జిల్లా జైలు పర్యవేక్షణాధికారి జి.సమ్మయ్య, జిల్లా సబ్ జైళ్ల అధికారి కె.శ్రీనివాస్, జైలు వైద్య అధికారి జి.రమేష్, జైలర్ బి.రమేష్, డిప్యూటీ జైలర్లు ఎ.శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.సుధాకర్‌రెడ్డి, ఎల్.రమేష్, గార్డింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్ డ్రైవర్లపై ఫైన్లు విధించిన ట్రాఫిక్ ఎస్సై డేవిడ్



**పోచమ్మమైదానం, ఆగష్టు 17, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ పోలీస్ కమీషనర్ డాక్టర్ తరుణ్ జోషి ఐపీఎస్, డీసీపీ పుష్పారెడ్డి ఆదేశాల మేరకు, వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ మధుసూదన్ పర్యవేక్షణలో సీఐ బాబూలాల్ ఆధ్వర్యంలో పోచమ్మమైదానం నుంచి దేశాయ్‌పేట రోడ్ వరకు రోడ్లపై ఇష్టానుసారంగా ఇసుక ట్రాక్టర్లు నిలుపుతున్నారని అంతేకాకుండా వాహనదారులకు, స్కూలు పిల్లలకు ఇబ్బంది కల్గిస్తు రోడ్లపై ఇష్టానుసారంగా ట్రాక్టర్లు నిలపరాదని ట్రాఫిక్ అంతరాయం కలిగించవద్దని, స్కూల్ కాలేజ్ వేళ్లే దారి కావున రోడ్ల మీద పెటనకూడదని ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహణ కల్పిస్తూ వారికి కౌన్సిలింగ్ నిర్వహించిన ట్రాఫిక్ ఎస్సై సిలువేరు డేవిడ్. ఈకార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్‌షాక్‌తో పాడిగేదె మృతి



**జనగామ రూరల్, ఆగస్టు17, ప్రభాతవార్త:**

జనగామ జిల్లా పెంబర్తి గ్రామానికిచెందిన నిడిగొండ నర్సయ్యకు చెందిన పాడిగేదె విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యుత్ తీగలు తగిలి విద్యుత్‌షాక్‌కు గురై చనిపోయిందని బాధితుడు ఆరోపించారు. పాలతో జీవనోపాధిని పొందుతున్న తనకు పాడిగేదె మృతితో తన జీవనోపాధి మీద దెబ్బపడిందని, విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా కూడా విద్యుత్ వైర్లుసరిచేయకుండా దండాలు వేలాడతీసినట్లుగా ఉండడంతో పాడిగేదె విద్యుత్‌ప్రమాదానికి గురైనట్లు రైతు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం, అధికారులు ఎలాగైనా తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. కాగా, కొత్తసబ్‌స్టేషన్‌కు వందమీటర్ల దూరంలోనే విద్యుత్ వైర్లు దండాలుగా వేలాడుతున్న దృశ్యంతో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చునని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వీడి అప్రమత్తంగా ఉండాలని, అధికారులు స్పందించి రైతు నిడిగొండ నర్సయ్యకు న్యాయం చేయాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

# గ్రామాలలో వరుస దొంగతనాలు

**తిరుమలాయపాలెం,ఆగస్టు 17, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని పలు గ్రామాల్లో 10రోజుల వ్యవధిలో వరుస దొంగతనాలకు పాల్ప డుతూ... ఇండ్లతో పాటు దేవాలయాల్ని టార్గెట్ చేస్తున్నారు. ఇంత జరుగుతున్న పోలీసులు పట్టించుకోకపోవడం శోచనీయం. ఇటీవల తిరుమలయపాలెం మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్‌కి అతికొద్ది దూరంలో దొంగలు ఇండ్లలోకి చొరబడి చోరీకి పాల్పడ్డారు. ఇదే క్రమంలో మంగళవారం రాత్రి పిండిప్రోలు శివాలయంలో తాళాలు పగలగొట్టి ఉండిలో ఉన్న సుమారు రూ. 15,000నగదు ఎత్తుకెళ్ళారని అర్చకులు మడికంటి వీరభద్రం తెలిపారు. అనంతరం ఏలువారిగూడెం రామాల యంలో బీరోలు శివాలయంలో ఇనపరాడ్లుతో తాళాలు పగలగొట్టేందుకు ప్రయత్నించారు. స్దానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా ఏఎస్ఐ రాఘవ ఇబ్బంది అక్కడికి వెళ్ళి పరిశీలించి క్లూస్ టీమ్‌కు సమాచారం అందించారు. క్లూస్ టీం అధికారులు వచ్చి కొన్ని ఆధారాలను సేకరించారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు లేకపోవడం రాత్రి సమయంలో పోలీసులు పెట్రోలింగ్ చేయకపోవడం వరుస దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

# పాలక్యాన్లలో గుట్కా వ్యాపారం



**వరంగల్ క్రైమ్, ఆగష్టు 17, ప్రభాతవార్త**

ప్రభుత్వ నిషేధిత గుట్కా, తంబాకు లాంటి అక్రమ సరఫరా వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యక్తులు కొత్త పంథాలను అవలంభిస్తున్నారు. హన్మకొండలోని ఏషియన్ మాల్‌ఎదురుగా పాల వ్యాపారం ముసుగులో ఓ క్యాన్‌లో గుట్కా మరొక క్యాన్‌లో పాలు తీసుకొని తన రెగ్యులర్ కస్టమర్స్ పాన్‌షాప్ ఓనర్లకు సరఫరా చేస్తున్నాడు. పక్కా సమాచారంతో హన్మకొండ పోలీసులు బుధవారం ప్రత్యేక నిఘా పెట్టి సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించాడు. ఈ విధంగా పోలీసులకంట పడకుండా ఇతనితో పాటు వ్యాపారం చేస్తున్న హసన్‌పర్తి రవీందర్‌తో పాటు కలిసి వ్యాపారం చేసే సదానందం భిక్షపతి అనే వ్యక్తలను అరెస్టు చేశారు. వీరందరికీ ఎల్కతుర్తి సూరారంకు చెందిన వ్యక్తి గుట్కా సరఫరా చేస్తున్నాడని ఇందులో ముగ్గురు వ్యక్తుల అరెస్టుతో పాటు వారి వద్ద నుంచి లక్ష రూపాయలు విలువ గల పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రాజు, ఉమ, అక్రమ్ పాషా క్రైమ్ విభాగం ఏఎస్సై కొమురయ్యలు ఉన్నారు.

# నల్లబెల్లం తరలిస్తున్న వాహనాలను సీజ్‌చేసిన పోలీసులు



**రఘునాథపల్లి, ఆగస్టు17, ప్రభాతవార్త:**

బీదర్‌నుంచి వరంగల్‌కు రెండు బొలెరో వాహనాల్లో నల్లబెల్లం రవాణా చేస్తున్నటువంటి కర్ణాటక గుల్బర్గాకు చెందిన శివకుమార్, రాజు, శంకర్ అనే ముగ్గురు వ్యక్తులను మండలకేంద్రంలోని టోల్‌ప్లాజా వద్ద విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు బుధవారం ఉదయం అదుపులోకి తీసుకుని రెండు బొలెరో వాహనాలను సీజ్‌చేశారు. అందులో తరలిస్తున్న 30క్వింటాళ్ల నల్లబెల్లం స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కేసునమోదు చేసుకని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వీరేందర్ తెలిపారు.

# గేదెల కోసం చెరువులో దిగి వ్యక్తి మృతి

**టేకులపల్లి, ప్రభాతవార్త :**

టేకులపల్లి మండలం బోడు కొత్తగూడెం గ్రామానికి చెందిన ఎట్టి లక్ష్మినర్సు (55) అనే వ్యక్తి గేదెల కోసం చెరువులో దిగి మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం కోయగూడెం ఓసీ సమీపంలోని ఓ చెరువు సమీపంలో గేదెలను మేత కోసం తీసుకెళ్లారు.

ఆ గేదెలు ఆ చెరువులో దిగాయి. వాటిని బయటకు తోలుకొచ్చేందుకు ప్రయత్నం చేయగా, రాక పోవడంతో ఆయనే స్వయంగా చెరువులో దిగి బయటకు తోలే ప్రయత్నం చేయగా, లోతుగా ఉన్న ప్రాంతానికి వెళ్లి ఈత కొడుతూ బయటకు వచ్చే ప్రయత్నం చేసినా చివరకు ఆ నీటిలో మునిగి మృతి చెందాడు. ఎట్టి లక్ష్మినర్సు రోజువారిగానే వ్యవసాయం చేసుకుంటూ గేదెలు తోలుకొని ఓసీ వైపు వెళ్లాడు. బోడు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం. మృతుడు లక్ష్మినర్సుకు నలుగురు కూతుళ్లు, ఒక కొడుకు, భార్య ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

# 40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత





**వరంగల్ క్రైం, ప్రభాతవార్త**

నగరంలోని ప్రభుత్వ వ్యతిరేఖ కార్యక్రమాలకు, అక్రమ వ్యాపారాలకు పాల్పడుతున్న వారిపై కమీషనరేట్ టాస్క్‌ఫోర్స్ అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు. బుధవారం అదనపు డీసీపీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్ ఐపీఎస్, ఏసీపీ ఎం. జితేందర్ రెడ్డి ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్స్ వి.నరేష్ కుమార్, ఎం. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నగరంలో పలుచోట్ల దాడులు నిర్వహించారు. హసన్‌పర్తి మండలం కోమటిపెల్లి గ్రామంకు చెందిన షేర్ల తిరుపతి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అక్రమంగా నిల్వ చేసిన 40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంను, లేబర్ కాలనీకి చెందిన జోగు రఘువీర్ వద్ద నుంచి ఆరు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. సదరు వ్యక్తులపై పూర్తి విచారణ జరిపి శాఖాపరమైన కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ముందస్తు ప్రణాళికలో భాగంగా నిఘా పెట్టి నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. సామాన్య ప్రజలకు చెందాల్సిన బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసి వ్యాపారం చేయడం చట్టపరమైన నేరమని ఎవరూ ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడిన శిక్ష అర్హులవుతారని హెచ్చరించారు. ప్రభుత్వ వ్యతిరేకమైన ఎలాంటి కార్యకలాపాలకు పాల్పడిన సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని నేర రహిత నగరానికి చేయూతను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# పోక్సో యాక్టు కింద కేసు నమోదు

## ఎస్సై దూలం పవన్




**మరిపెడ, ఆగస్టు 17, ప్రభాతవార్త:**

అమ్మాయిల పట్ల అసభ్యకరంగా వ్యవహరిస్తూ వేధిస్తున్న వ్యక్తిపై పోక్సో యాక్టు కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై దూలం పవన్ తెలిపారు. బుధవారం పిఎస్‌లో ఆయన వివరాలు వెల్లడించారు. మున్సిపాలిటీ కేంద్రంలో ఒక ప్రైవేట్ పాఠశాలలో చదువుతన్న విద్యార్థిని నర్సింహుల పేట మండలానికి చెందిన యువకుడు రోజూ బైక్‌పై వచ్చి అమ్మాయిని వేధిస్తున్నారని అతనిపై బాధిత తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతున్న పిల్లలపై ఎవరైనా ఆకతాయిలు అసభ్యకరంగా ప్రవర్తిస్తే సహించేది లేదన్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**నెక్కొండ, ఆగస్టు 17, ప్రభాతవార్త**

నెక్కొండ మండల తెరాస పార్టీ నాయకులు తాటిపల్లి శివకుమార్ తండ్రి తాటిపెల్లి మార్కండేయ సంవత్సరిక కార్యక్రమానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పెద్ది స్వప్న నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి రమేష్, జడ్పిటిసి సరోజ హరికిషన్, ఫ్యాక్స్ చైర్మన్ మారం రాము, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ కొమ్మారెడ్డి, రవీందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సంగాని సూరయ్య, కొమ్ము రమేష్‌యాదవ్, అబ్దుల్‌నబీ, కారింగుల సురేష్, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# పరకాల వార్త

## విద్యాశాఖ సమీక్ష సమావేశం



పర్వతగిరి, ఆగస్టు 17, ప్రభాతవార్త

పర్వతగిరి ఎంపిడివో ఆఫీస్ సమావేశం మందిరంలో ఈ రోజు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గ్రామ సర్పంచ్‌లు ఎంపిటిసిల సమక్షంలో విద్యాశ్యాఖ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపిపి లునావత్ కమల పంతులు, జడ్పిటిసి బానోతు సింగులాల్, జడ్పి కోఆప్షన్ మెంబర్ ఎండి సర్వర్, ఎంపిడివో చక్రాల సంతోష్‌కుమార్, ఎంఇవో చదువుల సత్యనారాయణ, నోడల్ ఆఫీసర్ గయపు లింగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు తెలపడం జరిగింది. అదేవిధంగా మన ఊరు మనబడి పథకంలో అమలు చేయబడుతున్న పథకాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి బానోతు సింగులాల్ మాట్లాడుతూ పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ



పర్వతగిరి, ఆగస్టు 17,ప్రభాతవార్త

పర్వతగిరి మండల కేంద్రంలో సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలను స్టాండింగ్ కమిటీ చైర్మన్,జడ్పిటిసి సంగులాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఎంపిపి కమల పంతులు స్థానిక సర్పంచ్ మాలతి సోమేశ్వర్‌రావు, సోమారం సర్పంచ్ రేణుకా నాగయ్య, ఎంపిటిసిలు మాడుగుల రాజు, బొట్ల మహేందర్‌లతో పాల్గొన్న జిల్లా కోఆప్టేడ్ సభ్యులు మహ్మద్ సర్వర్, విద్యార్థులచే మాట్లాడి తనిఖీ అనంతరం ప్రిని పాల్ సమ్మయ్యతో సౌకర్యాలను గురించి చర్చించారు. తనిఖీ చేయడానికి మీరెవరని ప్రిన్సిపా ల్ సమ్మయ్య ప్రశ్నించగా స్థానిక జడ్పిటిసి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## విద్యార్థులకు నోట్‌పుస్తకాల పంపిణి



నర్సంపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త

స్థానిక ముగ్దుంపురం పాఠశాల విద్యార్థులకు ఆడెపు రవీందర్, గద్ద మీది శ్రావణ్‌లు నోట్ పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెండ్యాల జ్యోతి ప్రభాకర్, నోడల్ అధికారి గుడిపూడి రాంచందర్‌రావు, ఎస్ఎంఎసీ చైర్మన్ చీకటి ప్రసాద్, వార్డు నెంబర్‌లు పెండ్యాల సదానందం,మాజీ ఎస్ఎంసీ చైర్మన్ జూలూరి వెంకటేశ్వర్లు, కార్యదర్శి షేక్ రహీంపాషా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.సదాశివన్, కేచందర్, ఆర్.శైలజ, రోహిణి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతో బయానక పరిస్థితులు

### బంద్ ప్రశాంతం... బిజెపి నేతలు

పరకాల, ఆగస్టు 17, ప్రభాతవార్త

పరకాల నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీకి ఓటమి తప్పదని భయంతోనే చల్లా ధర్మారెడ్డి పోలీసులు కుమ్మక్కై బిజెపి వర్గీయులపై దాడికి పాల్పడుతున్నారని బిజెపి నాయకులు దుయ్యబట్టారు బిజెపి నేత కాచం గురుప్రసాద్‌పై టిఆర్ఎస్ వర్గీయులు దాడి చేసిన నేపథ్యంలో బుధవారం బంద్‌కు బిజెపి తరుపున ఇచ్చిన బంద్ ప్రశాంతంగా జరిగింది. ఈ మేరకు వ్యాపార వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఈసందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి పెసరు విజయచందర్‌రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ కార్యకర్తలు గుండాల్లా ప్రవర్తిస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాచం గురుప్రసాద్‌పై కార్యకర్తలు దాడి చేయడాన్ని ఖండించారు. రాష్ట్రంలో బిజెపి ఎదుగుదలను చూసి ఓర్వలేక టిఆర్ఎస్ నాయకులు బిజెపి నాయకులపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గురుప్రసాద్‌పై జరిగిన దాడిని చూస్తే ఈ విషయం స్పష్టంగా అర్థమవుతోందని తెలిపారు. ప్రతిపక్ష నాయకులపై దాడి చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. ఇలాంటి నీచమైన సంస్కృతిని రాజకీయాలకు అంటిస్తే.. టిఆర్ఎస్ అందులోనే మాడి మస్సై పోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిఆర్ఎస్‌పై రోజు రోజుకు ప్రజల్లో విశ్వాసం తగ్గుతోందని ఆయన అందుకే టిఆర్ఎస్ నేతలు అసహనానికి గురవుతున్నారని చెప్పారు. చట్టపరంగా వ్యవహరించాల్సిన పోలీసులు టిఆర్ఎస్ ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. భవిష్యత్‌లో టిఆర్ఎస్ నాయకులు ఇదే తరహాలో ప్రవర్తిస్తే... తమ ఆగ్రహానికి గురికాక తప్పదని రాజేందర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎనుగుల రాకేష్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జుల సత్యనారాయణరావు, రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండి జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న,బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మేకల రాజవీరు, స్థానిక కౌన్సిలర్లు కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణాచారి, పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, రూరల్ అధ్యక్షుడు పుట్ట రవీందర్, మాజీ సర్పంచ్ సిరంగి ఫణీష్, రజక సెల్ కో కన్వీనర్ సారంగపాణి, చేనేతలకు కో కన్వీనర్ ధర్నా నారాయణదాస్, నడికూడ ఉపాధ్యక్షులు గోగుల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శులు గంజుల నిరంజన్, కుక్కల విజయ్, ఉపాధ్యక్షులు సంఘ పురుషోత్తం, నాగెల్లి రంజిత్, పాలకుర్తి ప్రతాప్, బిజెపి పట్టణ అధ్యక్షులు కొలనుపాక సిద్దు తదితరులు పాల్గొన్నారు.





## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన టిఆర్ఎస్ నాయకులు





రాయపర్తి, ఆగస్టు 17, ప్రభాతవార్త

మండలంలోని విద్యానగర్ తండాలో బుధవారం అనారోగ్యంతో జాటోతు రాగూర్ మరణించగా వారి కుటుంబాన్ని జిల్లా టిఆర్ఎస్ నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి సర్పంచ్ నేతావత్ కిషన్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు రవి, ఉపసర్పంచ్ అనిల్, భద్రు, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఇరానీ టీస్టాల్‌ను ప్రారంభించిన ఎర్రబెల్లి ప్రదీప్ రావ్



పోచమ్మమైదానం, ఆగస్టు 17, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్‌లోని కొత్తవాడ 80 ఫీట్ రోడ్డు నందు చిల్ ఔట్ ఇరానీ టీస్టాల్‌ను ప్రారంభించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మంచి లాభదాయక వ్యాపారం టీస్టాల్ వ్యాపారం అని అందరికీ నచ్చేలా రుచికరమైన ఇరానీ చాయ్ అందించినప్పుడే వ్యాపారం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, మాజీ కార్పొరేటర్ యెలుగం శ్రీనివాస్, చిప్ప వెంకటేశ్వర్లు, ఫక్రుద్దీన్, పంగ దయానంద్, ఎర్రబెల్లి అభిమానులు రమేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపిని సన్మానించిన ఫీల్డ్ అసిస్టెంట్లు



రాయపర్తి, ఆగస్టు 17, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోవడంతో ఆనందం వ్యక్తం చేస్తూ బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డిని ఫీల్డ్ అసిస్టెంట్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, ఎంపిడివో జి.కిషన్, ఏపివో కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు అయితే ఉమా, కంది కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దంపతులు

నల్లబెల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త

నల్లబెల్లి మండల వైస్ఎంపిపి, ఆర్యవైశ్యసంఘం జిల్లా అధ్యక్షుడు గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా కూతురు వివాహానికి బుధవారం హాజరైన నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, జడ్పిటిసి పెద్ది స్వప్న దంపతులు, ఆ నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, ఫ్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి, కార్యదర్శి కోటి లింగాచారి, మాజీ ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, మాజీ వైస్ఎంపిపి పాలెపు రాజేశ్వర్‌రావు, క్లస్టర్ ఇన్‌చార్జిలు హింగ్లె శివాజీతో పాటు నాయకులు మామిండ్ల మోహన్‌రెడ్డి, కారుకూరి శ్రీనివాస్, రాజశేఖర్, చంద్రమౌళి, తిరుపతి, రాజు, అన్ని గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా పాపన్న పోరాటం



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 17, ప్రభాతవార్త:**
మధ్యయుగ భారతదేశంలో సమాజాని న్ని పట్టిపీడిస్తున్న సామాజిక, ఆర్థిక దోపిడిని నిరోధించి బహుజన రాజ్యం స్థాపించాలంటే స్వరాజ్య స్థాపనే శరణ్యం అని నమ్మిన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కేయూ అభివృద్ధి అధికారి ఆచర్యాపంతంగి వెంకటేశ్వర్లు అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 372వ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి మాట్లాడుతూ బహుజన వీరుడుసర్దార్‌సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చి భవిష్యత్ తరాలకు ఆయన స్ఫూర్తిని అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం డాక్టర్ చిర్ర రాజు, పులి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో బోనగాని యాదగిరిగౌడ్, సొల్తి కిరణ్‌గౌడ్, ఎ.ఆర్.పంజాల శ్రీధర్, డాక్టర్ సతీష్, మార్క రవి, బుర్రి ఉమాశంకర్, చీకటి శ్రీనివాస్, వంగ మల్లేశ్, బీసీ ఇన్‌చార్జి నాగరాజు, రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

## కేయూ ఇంజనీరింగ్ కళాశాల నూతన వైస్‌ప్రిన్సిపాల్‌గా డాక్టర్ వి.మహేందర్



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 17, ప్రభాతవార్త:**
కేయూ ఇంజనీరింగ్ కళాశాల(కో ఎడ్యుకేషన్) నూతన వైస్‌ప్రిన్సిపాల్‌గా డాక్టర్ వి.మహేందర్‌ను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. మంగళవారం డాక్టర్ మహేందర్ ప్రస్తుత వైస్‌ప్రిన్సిపాల్ అసీం ఇక్బాల్ నుంచి బాధ్యతలు స్వీకరించారు.

## ఎస్ఐ ప్రిలిమ్స్ ఎగ్జామ్ కటాఫ్ మార్కులు తగ్గించాలి




**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 17, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నిర్వహించిన ఎస్ఐ ప్రిలిమ్స్ ఎగ్జామ్స్‌లో కటాఫ్ మార్కులు తగ్గించాలని, మార్కుల విషయంలో రిజర్వేషన్లు పాటించకపోవడం వలన అనేకమంది వెనుకబడిన తరగతులకు సంబంధించిన ఎసీ స్, ఎస్టీ,బీసీ అభ్యర్థులు నష్టపోయే ప్రమాదం ఉందని పీడీఎస్‌యు కేయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.గోవర్ధన్, వి.కోటేశ్వర్ తెలిపారు. బుధవారం కేయూలోని లైబ్రరీ వద్ద ఎస్ఐ ప్రిలిమ్స్ రాసిన అభ్యర్థులకు కేటగిరి వారిగా కటాఫ్ మార్కులు తగ్గించాలని, ప్రశ్నపత్రంలో వచ్చిన తప్పుడు ప్రశ్నలన్నింటికి మార్కులు కేటాయించాలని, అభ్యర్థులందరికి సమాన కటాఫ్ మార్కుల నిర్ణయాన్ని పునరాలోచించి ఎస్సీ ఎస్టీ బీసీ అభ్యర్థులకు అన్యాయంజరగకుండా రిజర్వేషన్లు పాటిస్తూ కటాఫ్ మార్కులు నిర్ణయించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యు ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో అభిరాం, మహేష్, రాహుల్, సాయి, అరుణ్, అశోక్, గణేష్, నరేష్, రమ, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## నేడే సర్వాయి పాపన్నగౌడ్ 372 జయంతి ఉత్సవాలు – విజయవంతం చేయండి

**నయీమ్ నగర్, ఆగస్టు 17, ప్రభాతవార్త:**



సర్దార్‌సర్వాయి పాపన్నగౌడ్ 372 జయంతి ఉత్సవాన్ని విజయవంతం చేయాలని గోపా హన్మకొండ జిల్లా కమిటీ అధ్యక్షులు డాక్టర్ చిర్ర రాజుగౌడ్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. పాపన్న జయంతి కార్యక్రమాన్ని గ్రేటర్ వరంగల్ 1వ డివిజన్ ముచ్చర్లలో సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ విగ్రహం వద్ద ఈనెల 18న ఉదయం 9గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ హాజరుకానున్నారన్నారు. గౌడ ప్రజాప్రతినిధులు, సంఘం సొసైటీ అధ్యక్షులు, హన్మకొండ జిల్లా నుంచి గౌడసోదరులు బహుజన నాయకులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. అలాగే హన్మకొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉదయం10గంటలకు సర్దార్ సర్వాయిపాపన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని, గౌడసోదరులు అందరు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.




## కేయూ పీజీ నాల్గవ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలి



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 17, ప్రభాతవార్త:**
ఈనెల 27నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు కేయూ పరిధిలోని పీజీ రెండవ సంవత్సరం రెండోసెమిస్టర్ పరీక్షలను వెంటనే వాయిదా వేయాలని కేయూ రిజిస్ట్రార్ వెంకట్రాంరెడ్డికి పీడీఎస్‌యు యూనివర్శిటి బృందం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఈనెల 28న తెలంగాణ రాష్ట్ర పోలీస్‌కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్ష, అలాగే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు అయిన గ్రూప్–డి పరీక్షలు ఉన్నందున అదేసమయంలో పీజీపరీక్షలు ఉండటం వలన చాలా సంవత్సరాల నుంచి పోటీపరీక్షల కోసం కష్టపడి చదువుతున్న విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉందని, వెంటనే పీజీ పరీక్షలను విద్యార్థుల కోరిక మేరకు వాయిదా వేయాలని వారు డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మణిశంకర్, రాజు, శేఖర్, హరికిరణ్, నాగేందర్, సాగర్, శివ పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో వందేమాతరం గీతాలాపన



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 17, ప్రభాతవార్త:**
హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బుధవారం వందేమాతర గీతాలాపన కార్యక్రమాన్ని చేపట్టారు. 75సంవత్సరాల వజ్రోత్సవాల కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75సంవత్సరాలు గడిచిందని, 76వ సంవత్సరంలో అడుగుపెట్టామని, గడిచిన 75సంవత్సరాలలో దేశం శాస్త్ర సాంకేతిక, వ్యవసాయక, పారిశ్రామికంగా ప్రపంచ దేశాలతో పోటీపడుతుందని, భవిష్యత్‌లో ప్రపంచంలోనే అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించే దిశగా అడుగులు వేయాలని, ఇందుకు నేటి యువత నడుంకట్టాలని ప్రిన్సిపాల్ అన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ గిరిప్రసాద్, పుల్లరమేష్, డాక్టర్ సత్యదూల, నాగయ్య, లింగయ్య, మల్లేశ్, రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 1421 ఆసరా పించన్లు మంజూరు

**కామేపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలానికి 1421 ఆసరా పెన్షన్‌లు నూతనంగా మంజూరైనట్లు ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ బుధవారం తెలిపారు. 57 నుంచి 64 ఏళ్లు పైబడిన వారు 797,65 ఏళ్లు పై బడిన వారు 143,వితంతువు పెన్షన్‌లు 314,ఒంటరి మహిళలు 5, దివ్యాంగులు 149,ఫైలేరియా బాధితులు 13 మంది ఉన్నట్లు తెలిపారు. గతంలో మండలంలో 4,500లు ఉండగా వాటికి అదనంగా 1421 పెన్షన్లు మంజూరు కావడం జరిగిందని వెల్లడించారు. వారందరికి ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్లను అనతి కాలంలోనే అందించి ఆదుకోవడం జరుగుతుందన్నారు.

## మిని గురుకులంలో బోధనేతర సిబ్బంది నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**భద్రాచలం, ప్రభాతవార్త :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గత మినీ గురుకులం (బాలికలు) పినపాక పాఠశాల నందు పనిచేయుటకు భోధనేతర సిబ్బంది కొరకై స్థానిక గిరిజన మహిళల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. భోధనేతర సిబ్బందిని అవుట్‌సోర్సింగ్ పద్ధతిన నియామకం చేయడం జరుగుతుందని, భోధనేతర సిబ్బందిగా పనిచేయుటకు స్థానిక గిరిజన మహిళల అభ్యర్థన యొక్క విద్యార్థులతో పొందిన మార్కుల ఆధారంగా ఎంపిక చేయబడునని ఆయన అన్నారు. భోధనేతర సిబ్బంది ఖాళీలు అకౌంటెంట్ పోస్టుకు కావాల్సిన విద్యార్హతలు డిగ్రీ, ప్రిఫేర్ లెబలి, విత్ కంప్యూటర్ నాలెడ్జ్, అకౌంటెంట్‌కు నెలకు రూ.10వేలు, ఏఎన్‌ఎంకు రూ.9వేలు, వేతనం ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. అభ్యర్థులు తమ ధరఖాస్తులకు ఈ నెల 18వ తేదీ నుండి 22వ తేదీలోగా మినీ గురుకులం పినపాక నందు స్వయంగా సమర్పించాల్సి ఉంటుందని, అభ్యర్థుల ధరఖాస్తులను పరిశీలించిన అనంతరం వారి యొక్క విద్యార్హతల ఆధారంగా, మెరిట్ ప్రాతిపదికన ద్వారా ఎంపిక చేయబడునని ఆయన అన్నారు. స్థానిక గిరిజన మహిళ అభ్యర్థులను మాత్రమే నింపబడునని మరియు స్థానిక గిరిజన మహిళలకు మాత్రమే ప్రాధాన్యత ఉంటుందని, అభ్యర్థులు నిర్ణీత ధరఖాస్తు నమూనా ద్వారా మాత్రమే ధరఖాస్తు చేయాలని, బయోడేటా ఫారం ద్వారా సమర్పించకూడదని, అలాగే అవసరమగు అర్హతలు గల స్థానిక గిరిజన మహిళా అభ్యర్థులు లభించినచో అర్హతలలో సడలింపు కూడా ఇవ్వబడునని, ఆయన తెలుపుతూ ఇంకా ఏమన్నా వివరాల కొరకు ప్రధానోపధ్యాయులు, మినీ గురుకులం, పినపాక సెల్ నెంబర్ 7702166281కు కాల్ చేసి తెలుసుకోవాలని ఆయన అన్నారు.

## కేసిఆర్ విఆర్ఏలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**
విఆర్ఏలకు 2017లో మరియు 2020లో తెలంగాణ రాష్ట్ర శాసనసభ సాక్షిగా ముఖ్యమంత్రి కేసిఆర్ పే స్కేల్ అమలు చేస్తామని ప్రకటించారు కానీ నేటి వరకు పే స్కేలు అమలుకు నోచుకోవడం లేదని విఆర్ఏల జేఏసీ జిల్లా సహాయ అధ్యక్షులు కొండయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే.బ్రహ్మాచారి తెలిపారు. విఆర్ఏలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని, జూలై 25వ తేదీ నుండి జరుగుతున్న రాష్ట్ర వ్యాప్తం నిరవధిక సమ్మెను ప్రభుత్వం పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ విఆర్ఏలు భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. అర్హులైన విఆర్ఏలకు ప్రమోషన్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కారుణ్య నియామకాలు చేపట్టాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పనిభారం అధికంగా ఉందని, వేతనాలు మాత్రం చాలా తక్కువగా ఇస్తున్నారని వాపోయారు. సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకోవాలని, గత హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి సమ్మె చేస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించడం మంచిది కాదని వెంటనే చర్చలను ప్రారంభించి కార్మికుల డిమాండ్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు నకిరికంటి నాగరాజు, వీఆర్ఏల జేఏసీ నాయకులు నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, గణేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పట్టని పాలకులు

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఏ స్టాలిన్

*ములుగు, ఆగస్టు 17, ప్రభాతవార్త :*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విద్యారంగ సమస్యలు పట్టించుకోవడం లేదని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఏ స్టాలిన్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజి ఆవరణలోని భగత్ సింగ్ ప్రాంగణంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా 1వ మహా సభలు బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మహసభలను పురస్కరించుకొని ఏఐఎస్ఎఫ్ జెండాను విశిష్ట అతిథిగా విచ్చేసిన మాజీ రాష్ట్ర నాయకులు జంపాల రవీందర్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ప్రతినిధుల మహాసభలకు అధ్యక్ష వర్గంగా కుమ్మరి సాగర్, త్రికోవెల వేణులు వహించారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ కేంద్రంలో చదువులపై జిఎస్టిలు రాష్ట్రంలో ప్రైవేటు, కార్పోరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడికి అడ్డు చెప్పకపోగా ప్రైవేటు యూనివర్సిటీలను ప్రత్యేక్షంగా తీసుకొచ్చి ప్రతక్షంగా విద ్యతో వ్యాపారం చేయడం సిగ్గుచేటని, నేటి పాలకులు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత ్వం విద్యారంగానికి బడ్జెట్లో 2.64 శాతం, రాష్ట్ర బడ్జెట్లో 6.29 శాతం మాత్రమే కేటాయించడం జరిగిందని, దీని ద్వారా విద్యారంగం ఎలా సాగుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యను పూరి ్తగా దూరం చేసే కుట్రను ప్రభుత్వాలు చేస్తున్నాయని, కేంద్రంలో నూతన జాతీయ విద్యావిధానం 2020 పేరుతో విద్యా కార్పోరేటీకరణ, విద్యాకేంద్రీకరణ, కాషాయికరణ చేయాలని చూస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రైవేటు, కార్పోరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడికి అడ్డు చెప్పకుండా ఫీజుల దోపిడిని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో పాఠశాలలు ప్రారంభమై 3 నెలలు కావస్తున్నా ప్రభుత్వ పాఠశాలలకు పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు ఇవ ్వలేదని దీనితో విద్యాబోధన కుంటుపడుతుందని ఆయన ఆవేదన చెందారు. ప్రభుత్వ జూనియర్ కాలేజిల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వాలు వాటిని అమలు చేయడం లేదని ఆరోపించారు. ఎంఓఎం కార్యక్రమంలో 9123 పాఠశాలలు చేర్చి 1000 పాఠశాలలను కూడా ఎంపిక చేయలేదని, అతే విధంగా 3497 కోట్లు ఇస్తామని 100 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని స్టాలిన్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల విద్యలో 20,519 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిలో 22 జిల్లాల్లో సైతం విద్యాధికారులు లేరని, కళాశాల విద్యలో 7550 టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు, యూనివర్సిటీల్లో 2560 టీచింగ్, 3000 నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉనా ్నయని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 3850 వేల రూపాయలు స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఉండటంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన వివరించారు. విశిష్ట అతిథులుగా విచ్చేసిన మాజీ రాష్ట్ర నాయకులు జంపాల రవీందర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యారంగ సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేయాలని ఆయన కోరారు. ఈ మహాసభలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు బాషబోయిన సంతోస్, ల్యాదెల శరత్, మాజీ జిల్లా నాయకులు బండి నర ్సయ ్య, బాలుగు గణేష్, ఎన్.రాజ్ కుమార్, త్రికోవెల వేణు, మోహన్, ఎండీ పాషా, టి.వినోద్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# ములుగు వార్త

## బహుజన ముద్దుబిడ్డ సర్వాయి పాపన్న

### -- బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు అన్న మోహన్

*ములుగు టౌన్, ఆగష్టు 17, ప్రభాతవార్త*

సర్ధార్ సర్వాయి పాపన్న 372వ జయంతి సభ ఉత్సవాలు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు బహుజన సమాజ్ పార్టీ



ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో గౌడ ఐక్య వేదిక ములుగు జిల్లా నాయకులు ముంజాల భిక్షపతి అధ్యక్షన నిర్వహించగా బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు అన్న మోహన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దళితబహుజన ముద్దుబిడ్డ సర్వాయి పాపన్న అన్నారు.గోల్కొండ కోటను జయించిన మహోన్నత వ్యక్తి అని ఆయన కొనియాడారు.ముందుగా కేక్ కట్ స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడు గుండెబోయిన భిక్షపతి, రాజు,పులి ప్రకాష్ గౌడ్, గౌడ ఐక్యవేదిక యూత్ జిల్లా నాయకులు పైడిమల్ల రంజిత్, పోరిక శ్యామల్ నాయక్, బీఎస్పీ నాయకులు మోరె సతీష్, చంటి దాసు, బొచ్చు ప్రశాంత్, జన్ను శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం బృహత్ కార్యక్రమం

### -- రక్తదానం చేసిన సబ్రిజిస్ట్రార్ తస్లీమా

*ములుగు, ఆగష్టు 17, ప్రభాతవార్త*

రక్తదానం మరొకరికి ప్రాణదానంతో సమానమని ములుగు సబ్రిజిస్ట్రార్ తస్లీమా అన్నారు.75వ స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని ములుగు ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరంలో పాల్గొన్న సబ్ రిజిస్ట్రార్ తస్లీమా రక్తదానం చేశారు.స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలలో రక్తదాన శిభిరం లాంటి బృహత్ కార్యక్రమం చేయడం వల్ల ఎన్నో వేల ప్రాణాలకు ఆయువుగా నిలుస్తుందని ఆమె అన్నారు.



# అత్యంత వైభవంగా పోచమ్మల పండుగ ....!!

**-ఈ మాసాంతం వరకు పండుగ నిర్వహణ**

**-కాటాపురంలో పోచమ్మకు బోనాల మొక్కులు**

**-తెలంగాణ ప్రజలు వైభవంగా జరుపుకునే పండుగ బోనాలు**

**-భక్తిశ్రద్ధలతో మహిళలు ఉపవాస దీక్షలు**

*తాడ్వాయి ప్రభాతవార్త :*

ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామాలలో తెలంగాణ ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకునే పోచమ్మల పండుగ రానే వచ్చింది. శ్రావణమాసాన్ని పురస్కరించుకుని ఆగష్టు నెలలో ఈ బోనాల పండుగను నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. తాడ్వాయి మండలంలోని అన్ని గ్రామాలలో బోనాల పండుగను ఆదివారం నుండి ప్రారంభమై ఈ నెల 30 వరకు జరుపుకుంటారు. బుధవారం రోజున కాటాపురంలో పోచమ్మకు పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి, కోళ్ళను బలిచ్చారు. మహిళలు ఇంటి నుండి బోనాలతో బయలు దేరి డప్పు చప్పుళ్ళతో ఊరేగింపుగా ప్రతి ఇంటి నుండి గ్రామంలోని పోచమ్మ గుడి వద్దకు బయలు దేరారు. పోచమ్మ గుడి చుట్టూ ప్రదక్షణలు చేసి మొక్కలు ఇచ్చారు. కాటాపురం క్రష్టరు,తాడ్వాయి, నార్లాపురం ఏరియాలలో బోనాల పండుగ వైభవంగా నిర్వహించారు. మహిళా భక్తులు ఈ రోజు నుండి నాలుగు రోజుల పాటు ఇంటిళ్ళిపాది ఉపవాస దీక్షల్లో ఉంటారు. శ్రావణమాసం అయినందున ఉదయాన్నే పవిత్ర స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలతో ఆలయాలకు చేరుకుని పూజలు చేస్తారు. బోనాల పండుగ సంబురాలు మిన్నంటిపోయాయి. ఏజెన్సీ ప్రాంతంలోని అన్ని గ్రామపంచాయతీలలో అన్ని వర్గాల ప్రజలు ఈ పండుగ జరుపుకున్నారు. ఇండ్ల ముందట మామిడి తోరణాలు అలంకరించి పసుపు కుంకుమలతో వాకిళ్ళలలో ముగ్గులతో అలంకరించారు. దీంతో అన్ని గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది.





# వ్యవసాయశాఖ రైతులకు అవగాహన సదస్సు

### వరి, పత్తి పంటలకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

### ఏడీఆర్ డా. ఉమారెడ్డి

*ములుగు, ఆగస్టు 17, ప్రభాతవార్త :*

మండంలోని రాంచంద్రాపూర్ గ్రామంలో ప్రాంతీయ వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ఏఆర్ఎస్ ఏడిఆర్ డా. ఉమారెడ్డి హాజరై రైతులకు పలు సూచనలు ఇచ్చారు. వరిలో అగ్గి తెగులు లక్షణాలు నూలు కండె ఆకారంలో మచ్చలు ఆకుపైన గమనించిన వెంటనే ఐసో ప్రోపధియోలిన్ 1.5 గ్రా. లేదా కాసుగామైనిన్ 2.5 గ్రా. లేదా ట్రై సైక్లోజోల్ 0.6 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. పత్తి పంటలో రసం పీల్చే పురుగు పచ్చదోమ ఆశించినట్లుగా గమనిస్తే దాని నివారణకు గాను ఫోనికామిడ్ 0.3 గ్రా. లేదా ఎసిఫెట్ 1.5 గ్రా. లేదా ఫిప్రోనిల్ 2 మి.లీ లేదా ఎసిటామిప్రిడ్ 0.2 గ్రా. లేదా డైఫెన్థయారాన్ 1.25 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. కురుస్తున్న వర్షాలకు పత్తిలో నీరు నిల్వ ఉండటం వలన పోషకాల లోపాలను గమనిస్తే వీటి నివారణకు గాను ఫాలిడ్ 19.19.19 10 గ్రా. లేదా మల్టిక్ 10 గ్రా. యూరియా ద్రావణాన్ని వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని ఏడిఆర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఏఏటిటి సెంటర్ కో ఆర్డినేటర్ డా. నర్సయ్య, డా. సతీష్ చంద్ర, డా. రాంప్రసాద్, డా. మధు, మండల వ్యవసాయాధికారి ఎం. సంతోష్, రైతు బంధు కో ఆర్డినుటర్ నాగిడి అనంతరెడ్డి, వ్యవసాయా విస్తరణాధికారి ఎం. నూతన్ ప్రసాద్ రైతులు పాల్గొన్నారు.



# సర్వసభ్యసమావేశానికి అధికారుల గైర్హాజరుపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం




**ప్రజాసమస్యలు తీర్చేందుకు అధికారులు**

**జడ్పీవైస్‌చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి**

**ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి**

**బచ్చన్నపేట, ఆగస్టు17, ప్రభాతవార్త:** మండలంలోని ప్రజల సమస్యలు తీర్చేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారుకానీ మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు గైర్హాజరు కావడంతోపాటు కొందరు అధికారులు సమయపాలన లేకుండా రావడంపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని శాఖలలో అధికారులకు మండల సభకు హాజరు కావడం లేదని, సరైన సంజాయిషీ ఇవ్వకపోవడం సరైన పద్ధతి కాదని మార్చుకోవాలని జడ్పీవైస్‌చైర్ పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి, ఎంపీపీ భావండ్ల నాగజ్యోతి అన్నారు. బుధవారం మండలకేంద్రంలో మండల సర వ్యసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. విద్యుత్‌శాఖ, విద్యశాఖల అధికారుల పనితీరుపై మండలంలోని ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తంచేశారు. గతంలో సర్వసభ్యసమావేశంలో గైర్హాజరు అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎన్నిసార్లు తీర్మానాలు చసినా ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసినా అధికారులలో మార్పు రావడంలేదని వారు ఆగ్రహం వ్యక్తంచేశారు. పెన్షన్ల అంశంపై 57ఏళ్లకు పైబడిన వృద్ధులకు, అలాగే వికలాంగులకు, వితంతువులకు, బీడీల పెన్షన్లకు దరకాస్తు చేసుకున్నవారికి ఇవ్వాలని కోరారు. ఇంకా ఎవరైనా పెన్షన్ కొరకు దరఖాస్తు చేసుకునే వారు ఉంటే ఆగసు 31వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని ఎంపీడీవో వెల్లడించారు. సాదా బైనామాలపైన సర్పంచ్‌లు వివరణ కోరగా సాదాబైనామాలో భూములను పట్టాలు చేస్తామని చెప్పి రోజులు గడుస్తున్నా జరగడం లేదని, దీనిపై కలెక్టర్ తీర్మానం చేసి పంపించాలన్సిందిగా కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో రఘురామకృష్ణ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

**రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి దయాకర్‌రావు**

**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు17, ప్రభాతవార్త:** స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ హాస్పటల్ నందు 75వ స్వతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేడాక్టర్ తాటికొండ రాజయ్య, జనగామ జడ్పీచైర్మన్, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్‌రెడ్డి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ఆరోగ్యానికి ఎంతోమేలు జరుగుతుందని, అదేవిధంగా రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమస్ఫూర్తితోనే ఆనాటి ఉద్యమ రథసారధి కేసీఆర్‌నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం చేపట్టి రాష్ట్రం సాధించకున్నామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో లేకపోవడంతో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతీ ఒక్కరు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలన్నారు. అనంతరం స్టేషన్‌ఘన్‌పూర్ తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్‌కు మంత్రి ధ్రువపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, డీఆర్‌డీఓ జి.రాంరెడ్డి, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, డీఎంహెచ్‌వో ఎ.మహేందర్, సూపరింటెండెంట్ సుగుణాకర్‌రాజు, డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధీర్, సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ పెంతల రాజ్‌కుమార్, మెడికల్ ఆఫీసర్ శ్రీవాణి, డాక్టర్ రవిరాథోడ్, డాక్టర్ ప్రసన్నకృష్ణ, ఎస్ఐ శ్రవణ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## దేశానికే తలమానికం చేనేత వస్త్రాలు

**రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:** చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని పబ్లిక్ గార్డెన్‌లో ఏర్పాటుచేసిన చేనేత వస్త్రప్రదర్శన మరియు అమ్మకాల కార్యక్రమాన్ని బుధవారం రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో నేసిన చేనేత వస్త్రాలకు రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే మంచి గుర్తింపు ఉందని ముఖ్యమంత్రి కేసీఆర్ చేనేత వస్త్ర పరిశ్రమకు ప్రాధాన్యతనిస్తూ చేయూతనిస్తున్నారన్నారు. వివిధ డిజైన్లలో నేసిన వస్త్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నగరమేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్, నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## జిల్లా స్థాయి అథ్లెటిక్ ఎంపిక

**మహబూబాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** ఈ నెల 24,25 తేదీలలో మెదక్‌లోని ఇందిరాగాంధీ స్టేడియంలో రాష్ట్ర స్థాయి జూనియర్ ఎనిమిదవ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా నుండి ఈ నెల 20న జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుందని అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ సెక్రటరీ బి. నాగమణి బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ధృవీకరణ పత్రాలు తీసుకొని 14 సం॥లు నుండి 20 సం॥ల లోపు ఉన్న బాలబాలికలు పాల్గొనాలని కోరారు.

## ఘనంగా వజ్రోత్సవ వేడుకలు

**రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**





**ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:** స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా డీఆర్డీవో కార్యాలయ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిభిరాన్ని రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వజ్రోత్సవాలలో భాగగా ఆగస్టు 8 నుండి 22వ వరకు ఒక్కో రోజు ఒక్కో కార్యక్రమాన్ని నిర్వహించి ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేశారని, ఈ శిభిరంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు పాల్గొని అనుకున్న దానికంటే ఎక్కువ మంది ఈ శిభిరంలో పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, అరూరి రమేష్, కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్, డీఆర్డీవో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్, ఆర్డీవో వాసు చంద్ర, జిల్లా వైద్యధికారి సాంబశివరావు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**నర్సంపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త**

మహాత్మజ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలల, కళాశాలలో నెలకొన్న సమస్యలను, దరిద్రరేఖకు దిగువనున్న విద్యార్థినిలకు తల్లిదండ్రులు కోల్పోయిన విద్యార్థులకు అడ్మిషన్ అవకాశం కల్పించాలని ఎబిఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎంఎస్ఎఫ్, బీఎస్ఎఫ్, యూఎస్ఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపేట రిజినల్ కోఆర్డినేటర్ రామ్‌సింగ్ గార్ల ద్వారా తెలంగాణ జ్యోతిరావుపూలే గురుకుల కార్యదర్శికి వినతిపత్రం అందించారు. అనంతరం బొట్ల నరేష్ మాట్లాడుతూ మహాత్మజ్యోతిరావుపేట గురుకుల పాఠశాలల కళాశాలల ప్రారంభమై రెండునెలలు గడుస్తున్నప్పటికి వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఉన్న మహాత్మజ్యోతిరావుపేట గురుకుల పాఠశాలలో అనేక సమస్యలతో సతమతమవుతూ విద్యను అభ్యసించే పరిస్థితి నెలకొందన్నారు. గురుకుల పాఠశాలలో ఇప్పటి వరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులు పంపిణి చేయకపోవడంతో విద్యార్థులు విద్యను ఏ విధంగా కొనసాగిస్తారని అన్నారు. మరో దిక్కు వరంగల్ జిల్లాలోని మహాత ్మ జ్యోతిరావుపేట గురుకులం పాఠశాలలో సొంత భవనాలు లేక అద్దె భవనంలో సౌకర్యాలు లేకపోవడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితిలో ఉంటూ విద్యను అభ్యాసించే పరిస్థితి నెలకొందన్నారు. అదేవిధంగా గురుకుల పాఠశాలలో పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంద శ్రీకాంత్, దపాక రాజేందర్, మారపల్లి క్రాంతి,సతీష్, వేణు, మాగ్గం సుమన్, వేణు, శ్రీకాంత్, పెద్దలు పాల్గొన్నారు.



# యువత దేశభక్తిని పెంపొందించుకోవాలి

### ఎమ్మెల్యే అరూరి రమేష్

### కబడ్డీ విజేతలకు క్రీడం షీల్డ్ లు అందజేత



**ఐనవోలు,ఆగస్టు17,ప్రభాతవార్త**
యువత దేశభక్తిని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా మండల పరిషత్,పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కబడ్డీ క్రీడం ముగింపు పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొని క్రీడాకారులతో కబడ్డీ ఆడి పోటీలు ప్రార ంభించారు.అనంతరం పోటీల్లో విన్నర్ రన్నర్‌గా నిలిచిన పున్నేలు,కొండపర్తి జట్లకు క్రీడ ం షీల్డ్‌లు ఎమ్మెల్యే అందజేశారు.పోటీలో గెలిచిన పున్నేలు జట్టుకు జడ్పీ కో-ఆప్షన్‌మెంబర్ ఉస్మాన్ అలీ ప్రోత్సాహకంగా రూ.పది వేలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత క్రీడల పట్ల రాణించి దేశ గౌరవాన్ని పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, ఏసిపి నరేష్‌కుమార్, పర్వతగిరి సీఐ అనుముల శ్రీనివాస్,ఎస్సై గుగులోతు వెంకన్న, ఎంపీవో రఘుపతిరెడ్డి,సొసైటీ వైస్ చైర మన్లు తక్కలపల్లి చందర్‌రావు, మాదాసు బాబు,స్తానిక సర్పంచ్ జన్ను కుమారస్వామి, సర్పంచ్‌లుకత్తి దేవేందర్, కట్కూరి రాజమణి బెనసన్, ఉప సర్పంచ్ అడ్డగుడి సతీష్, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పోలేపల్లి శంకర్‌రెడ్డి, బుర్ర రాజశేఖర్, నియోజకవర్గ అధికార ప్రతినిధి మిదె ్దపాక రవీందర్, నాయకులు దుప్పెల్లి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఫీల్డ్ అసిస్టెంట్లు

**ఐనవోలు,ఆగస్టు17,ప్రభాతవార్త**
ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టె ంట్లను ప్రభుత్వం విధుల్లో తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల ఫీల్డ్ అసిసె ్టంట్లు బుధవారం ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను హన్మకొండలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఎమ్మెల్యేకు ఫీల్డ్ అసిస్టెంట్లు పుష్పగుచ్చం అందించి ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఫీల్డ్ అసిస్టెంట్ అధ్యక్షులు కొలిపాక రాజు,ప్రధాన కార్యదర్శి కందిక కుమార్, జ్యోతి, ఎలేంద్ర, రాజేందర్, అక్బర్, యాదలక్ష్మి, రమ, అరుణ, సుశీల, పుల్లయ్య, కోటి ఉన్నారు.



## ప్రాణాన్ని రక్షిద్దాం కాపాడుదాం... రక్తదానం మహాదానం...



గోడిశాల వినయ్

**ఎల్కతుర్తి, ఆగష్టు 17, ప్రభాతవార్త**
మండలంలోని టీఆర్ఎస్వీ నాయకులు హుస్నాబాద్‌లో ప్రభుత్వ ఆస్పత్రిలో కుటుంబ సంక్షేమ శాఖ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా నియోజకవర్గ టీఆర్ఎస్వీ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్ మాట్లాడుతూ స్వతంత్ర్య భారతదేశంలో 75 సంవత్సరాల వజ్రోత్సవంలో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఒడితెల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు మండలానికి చెందిన యూత్ టీఆర్ఎస్వీ నాయకులు యువజన నాయకులు హుస్నాబాద్‌లో జరుగుతున్న రక్తదాన శిబిరంలో దాదాపు 30 మంది టీఆర్ఎస్వీ నాయకులు రక్తదానం ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా గోడిశాల వినయ్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్వీ అధ్యక్షులు తంగళ్లపల్లి ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులు ఈరా కమలాకర్, అంబాల రాజు కడారి మురళీ కృష్ణ కర్ ఈర సురేష్ సాంబరాజు రమేష్ ఆరెపల్లి ప్రవీన్ వంచనగిరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పేదల బడుగు బలహీన

# వర్గాల అభివృద్ధి కోసమే బీజేపి

### కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీ భూ స్థాపితమే బీజేపి ఏకైక లక్ష్యం

### తెలంగాణ ప్రభుత్వం బీజేపి కార్యకర్తలను టార్గెట్ చేస్తుంది

**భీమదేవరపల్లి, ఆగష్టు 17, ప్రభాతవార్త**
దేశవ్యాప్తంగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి బీజేపి పాటుపడుతుందని బీజేపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. బుధవారం భీమదేవరపల్లి మండల బీజేపి పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి హన్మకొండ బీజేపి జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలో భూస్థాపితం చేయడం బీజేపి ఏకైక లక్ష్యం అని కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ద్వారా గ్రామాల అభివృద్ధికి పాటుపడుతుందని పేర్కొన్నారు. టీఆర్ఎస్ పార్టీ బీజేపి కార్యకర్తలను కక్షపూరితంగా టార్గెట్ చేస్తున్నారని పేర్కొన్నారు. టీఆర్ఎస్ పార్టీ బీజేపి కార్యకర్తలను కక్ష్యపూరితంగా టార్గెట్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హుస్నాబాద్ నియోజకవర్గ



ఇంచార్జ్ చాడ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివన్న తీగల భరత్ సత్యనారాయణ బీజేపి జిల్లా ప్రదాన కార్యదర్శి మాచర్ల కుమారస్వామి మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజ్ ముల్కనూర్ ఉపసర్పంచ్ సుద్దాల రఘు సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య మెట్టు అశోక్ రావు ఊసకోయిల కిషన్ మండల మహిళా మోర్చా అధ్యక్షులు అంబిర్ కవిత సారయ్య దుర్గా సింగ్ బుర్ర శివసాగర్ రాజు రమేష్ ఉప్పల కుమార్ సంపత్ శ్యామ్ వీరేందర్ రెడ్డి సాయి రవి వివేక్ దొంగల రణధీర్ రాజేందర్ కుమారస్వామి ఉదయ్ సదానందం రమేష్ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్నారై ఫోరం ప్రెసిడెంట్

**పోచమ్మమైదానం, ఆగష్టు 17, ప్రభాతవార్త**
గ్రేటర్ వరంగల్ ముద్దుబిడ్డ, లండన్ వరంగల్ ఎన్నారై ఫోరం ప్రెసిడెంట్, తూర్పు కాంగ్రెస్ నాయకులు, ఎల్బీనగర్‌కు చెందిన శ్రీధర్ నిల మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావును హన్మకొండలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ



సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ జిల్లాలో జరిగిని బోనాల పండుగ విజయవంతంగా నిర్వహించడం పట్ల చర్చించడం జరిగిందని అలాగే కొండా మురళీధర్ రావును అభిమానించే అభిమానులు లండన్‌లో తెలుగు వారు చాలా వరకు ఉన్నారని తప్పక లండన్‌కు రావాలని ఆప్యాయంగా కొండా మురళీధర్ రావును శ్రీధర్ కోరగా త్వరలో తప్పక వస్తానని మామీ ఇచ్చారు.

# వరంగల్ వార్త

## బెటాలియన్‌లో రక్తదాన శిబిరం




**మామునూర్, ఆగష్టు 17, ప్రభాతవార్త**
75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా మామునూర్ పోలీస్ నాల్గవ, 4వ బెటాలియన్ క్యాంపులో రక్తదాన శిబిరంను రెడ్ క్రాస్ సొసైటీ వరంగల్ వారి సౌజన్యంతో బెటాలియన్‌కు చెందిన అధికారులు, మెడికల్ స్టాఫ్‌తో బెటాలియన్ కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి 5వ బెటాలియన్ కమాండెంట్ పిజేపిసి చటర్జీ రక్తదాన శిబిరంను బెటాలియన్ ఆవరణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రెడ్ క్రాస్ ప్రతినిధి డాక్టర్ జె. కిషన్ రావు మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్నటువంటి వారిని కాపాడవచ్చు అని సంవత్సరానికి మూడు సార్లు సురక్షింతంగా రక్తదానం చేయవచ్చునని డాక్టర్ల పర్యవేక్షణలో తగు సూచనల ద్వారానే రక్తదానం ఇవ్వాలని అన్నారు. సమాజ సేవలో పాల్గొంటున్న ప్రతి ఒక్క పోలీసు అధికారి, సిబ్బందికి కమాండెంట్‌లు ధన్యవాదాలు తెలిపారు. శిబిరంలో దాదాపుగా 100 మంది పోలీసు అధికారులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ ఎన్. పెద్దబాబు, అసిస్టెంట్ కమాండెంట్ డి.నరేందర్ రెడ్డి, రాంబాబు, వేణుగోపాల్ రెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్‌లు శ్రీనివాసరావు, రమణ, సోమని, పోలీస్ అధికారులు సిబ్బంది, వైద్యుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవాల్లో భాగంగా చిత్రలేఖనం పోటీలు

### ఉత్సాహంగా పాల్గొన్న జేఎంజే కళాశాల విద్యార్థులు

### ఆకట్టుకున్న విద్యార్థులు గీసిన చిత్రాలు



**ధర్మసాగర్, ఆగష్టు 17, ప్రభాతవార్త**
స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా మండలంలోని కరుణాపురం జేఎంజే కళాశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థుల జాతీయ జెండాలను, భరతమాత, ఇండియా మ్యాప్‌లో భరత మాత లాంటి స్వాతంత్రానికి సంబంధించిన చిత్రాలను విద్యార్థులు చక్కగా పెయింటింగ్‌లతో డ్రాయింగ్ వేసిన చిత్రాలు వేసి దేశభక్తిని చాటుకున్నారు. అనంతరం ఉత్తమ పెయింటింగ్‌లు వేసిన విద్యార్థులకు కళాశాలప్రిన్సిపల్ సిస్టర్ విజయ బహుమతులు అందజేసి, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అయని సత్యశ్రీ, శారద, అనిత, సుశీల, రాజేందర్ రెడ్డి, బాల ప్రవీణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంచి డైరెక్టర్ కావాలని ఉంది

### షార్ట్ ఫిలిం డైరెక్టర్ ప్రదీప్

**ఎల్కతుర్తి, ఆగష్టు 17, ప్రభాతవార్త**
మండలానికి చెందిన గొర్రె ప్రదీప్ 75వ స్వాతంత్ర దినోత్సవం రోజున షార్ట్ ఫిలిం అవార్డు ప్రధానోత్సవంలో ఆర్టీసి చైర్మన్ డాక్టర్ సజ్జనార్ చేతుల మీదుగా బెస్ట్ షార్ట్ ఫిలిం అవార్డును అందుకున్నట్లు మండలంలోని దామెర గ్రామానికి చెందిన గొర్రె ప్రదీప్ అన్నారు. మీడియాకు వివిరస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గొర్రె ప్రదీప్ మాట్లాడుతూ ఆర్టీసి పైన షార్ట్ ఫిలీం చేయగా ఈ అవార్డు దక్కినట్లుగా వారన్నారు. అదే విధంగా ముందు ముందు మంచి డైరెక్టర్‌గా ఫిలిం మేకర్ డిజైనర్‌గా సినీ దర్శకుడు కావాలని ఉందని ఈ సందర్భంగా అన్నారు. పేద కుటుంబంలో పుట్టి ఇలాంటి అవార్డులు అందుకోవడం ఆనందకరమని మంచి డైరెక్టర్‌గా ప్రదీప్ ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని గ్రామస్థులు మండల వాసులు ఈ సందర్భంగా తెలియజేశారు.

# జనగామ వార్త



## రక్తదాన శిబిరం విజయవంతం



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:**
స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా చేపట్టిన రక్తదాన శిబిర కార్యక్రమం విజయవంతంగా జరిగింది. జిల్లాప్రధాన ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పాల్గొనగా శిబిరంలో పలువురు అధికారులు, ప్రజలు రక్తదానం చేశారు. ఈసందర్భంగా వారికి ఎమ్మెల్యే ముత్తిరెడ్డిరెడ్డి యాదగిరిరెడ్డి ధ్రువపత్రాలు అందించారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లోని సామాజిక ఆరోగ్యవైద్యశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతోపాటు జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని విజయవంతం చేయగా పాలకుర్తి నియోజకవర్గంలో రక్తదానం శిబిరం నిర్వహణ కార్యక్రమం కూడా విజయవంతంగా జరిగింది. ప్రతీ నియోజకవర్గంలోను 75వసంతాలు పూర్తి చేసుకున్న శుభతరుణంలో 75యూనిట్ల రక్తాన్ని సేకరణ లక్ష్యంగా పెట్టుకుని మూడు నియోజకవర్గాలకు కలిపి 225యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు వైద్యాధికారులు మహేందర్‌రెడ్డి తెలిపారు. ఈ రక్తదాన శిబిరానికి 300మంది దాతలు తమపేర్లను స్వచ్ఛందంగా నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

## శాంతియుత ర్యాలీ నిర్వహించిన వీఆర్‌ఏలు

**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు17, ప్రభాతవార్త:**
డివిజన్‌కేంద్రంలో వీఆర్‌ఏలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం నాటికి 24వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌పరిధిలోని ఐదు మండలాలు స్టేషన్‌ఘన్‌పూర్, జఫర్‌గడ్, చిల్పూర్, పాలకుర్తి, కొడకండ్ల మండలాలకు చెందిన వీఆర్‌ఏలు స్టేషన్ఘన్‌పూర్ రైల్వేస్టేషన్ నుంచి బస్టాండ్ మీదుగా ఆర్డీవోకార్యాలయం వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కృష్ణవేణికి వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చట్టబద్దమైన శాసనసభలో ఇచ్చిన హామీలు నేటికి నెరవేర్చకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగి తక్షణమే హామీలు అమలు చేయాలని కోరారు. పేస్కేల్ జీవో విడుదల చేసేవరకు సమ్మె కొనసాగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వీఆర్‌ఏలకు పేస్కేల్ జీఓ విడుదల చేయాలని, అర్హులైన వారికి ప్రమోషన్స్ ఇవ్వాలని, 55సంవత్సరాలు నిండిన వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో వీఆర్‌ఏల స్టేషన్‌ఘన్‌పూర్ మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎలిశాల రాము, జఫర్‌గడ్‌కు చెందిన వెంకన్న, కరుణాకర్, రవి, పాలకుర్తికి చెందిన మహేందర్, సుభాష్, ప్రవీణ్, చిల్పూర్‌కు చెందిన సత్యనారాయణ, రవీందర్, కొడకండ్లకు చెందిన వెంకన్న, వెంకటేశ్‌లు, మహిళ వీఆర్‌ఏలు రమ్యాజ్యోతి, స్వర్ణ, శారద,బేబి,మంజుల పాల్గొన్నారు.




## అప్పిరెడ్డిపల్లి స్టేజివద్ద పైలాన్‌ను ఆవిష్కరించిన బండిసంజయ్



**దేవరుప్పుల, ఆగస్టు17, ప్రభాతవార్త:**
ప్రజాసంగ్రామ యాత్రను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్ మండలంలోని కోలుకొండలోజెండా ఆవిష్కరణచేసి యాత్ర ప్రారంభించారు. ఈసందర్భంగా స్వతంత్ర సమరయోధుడు 106సంవత్సరాల మాచర్ల నర్సయ్యను శాలువాతో సన్మానించి 20వేల రూపాయలు ఆర్థికసాయం అందించారు. యాత్రలో ప్రజలను కలుస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణలోని ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్వయంగా తెలుసుకోవడం కోసం వారికి భరోసా ఇవ్వడంతోపాటు టీఆర్‌ఎస్ కుటుంబ అవినీతికి నియంత పాలనకు చరమగీతం పాడాలనే లక్ష్యంతో ప్రజాసంగ్రామ యాత్ర చేయడం జరుగుతుందని తెలిపారు. వేయి కిలోమీటర్ల మైలురాయి దాటిన సందర్భంగా ప్రజాసంగ్రామ యాత్ర చిహ్నంగా అప్పిరెడ్డిపల్లి స్టేజివద్ద పైలాన్‌ను ఆవిష్కరించి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నాయకులు, మండల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## కులవివక్షను పారదోలాలి

**స్టేషన్‌ఘన్‌పూర్, ప్రభాతవార్త:**
రాజస్థాన్ రాష్ట్రంలో శిశుమందిర్‌లో మూడవ తరగతి చదువుతున్న తొమ్మిదేళ్ల దళిత విద్యార్థి ఇంద్రకుమార్ మేఘనన్‌ను కుండలో నీళ్ల తాగినందుకు ఉపాధ్యాయుడు దుర్భాషలా డుతూ కొట్టడంతోపాటు చిత్రహింసలు చేయడం వల్ల 20రోజులు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ స్వాతంత్ర దినోత్సవం రోజున మృతిచెందడం జరిగింది. ఈమేరకు బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద విద్యార్థి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి మంద శ్రీనివాస్ మాదిగ, రాష్ట్రనాయకులు గాదెరాములు, గాదె శ్రీధర్, గుర్రం ఏసుబాబు, అశోక్, గుర్రం నవీన్, ఐలపాక శ్రీనివాస్, ఇస్రం శ్రీనివాస్ పాల్గొన్నారు.

**రఘునాథపల్లిలో...:**
రాజస్థాన్‌లో క్రూరంగా మారిన రాజ్‌పుత్ ఉపాధ్యాయుడు చైల్‌సింగ్ చేతిలో హతమైన దళిత విద్యార్థికి ఘనంగా నివాళులర్పించారు. బుధవారం రఘునాథపల్లి మండలంలోని వెల్ది గ్రామంలోఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్‌ల ఆధ్వర్యంలో స్థానిక కమ్యూనిటి హాల్ వద్ద విద్యార్థి చంద్రకుమార్ మెగ్వాల్ చిత్రపటం వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు దర్శనాల రవి, నాయకులు ముత్యాలనర్సయ్య, కొయ్యడస్వామి, సింగపురం రవి, చంద్రయ్య, యాదగిరి, రత్నం, ఎల్లయ్య, పద్మ పాల్గొన్నారు.



## గిరిజన సమాఖ్య జిల్లామహాసభలను జయప్రదం చేయండి



**జఫర్‌గడ్, ఆగస్టు17, ప్రభాతవార్త:**
మండలకేంద్రంలో తెలంగాణ గిరిజన జిల్లా సమావేశాన్ని విజయవంతం చేయాలని గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు జువారి రమేష్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18న జిల్లాకేంద్రంలో జరుగు తెలంగాణ గిరిజనసమాఖ్య 2వ జిల్లా మహాసభ స్థానిక కార్యాలయం గబ్బెట గోపాల్‌రెడ్డి భవనంలో జరుగుతుందని, సభకు జిల్లానలుమూలల నుంచి గిరిజన సోదరులు, మేధావులు, యువతీ యువకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గత కార్యక్రమాలను సమీక్షించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకోవడం కోసం జరుగు మహాసభకు ముఖ్యఅతిథులుగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్యానాయక్, మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి పాల్గొంటారు. సమావేశంలో జువారి శ్రీనివాస్, ధరావత్‌సురేష్, బానోత్ బన్సీ, భిక్షపతి పాల్గొన్నారు.

## దబ్బగుంటపల్లి విద్యార్థులకు అల్పాహారం అందచేత

**బచ్చన్నపేట, ఆగస్టు17, ప్రభాతవార్త:**
సామాజిక సేవే తన లక్ష్యమని, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల భవిష్యత్‌కు తోడ్పాటు అందించాలన్నదే తన ఆశయమని చిరసాయిరెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ సి.కల్నల్ నరేందర్‌రెడ్డి అన్నారు. దబ్బగుంటపల్లి ప్రాథమి కోన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిరోజు ఉదయం పాఠశాలకు రాగానే అల్పాహారంగా రోజుకు ఒకటి చొప్పున ప్రతీ విద్యార్థికి అరటిపండును అందచేయనున్నట్లు తెలిపారు. అరటిపండులో ఉండే గ్లూకోజ్ విద్యార్థులకు సరైన స్థాయిలో అంది మెదడు చాలా చురుకుగా పనిచేసి వారికి విద్యాబుద్ధులు సక్రమంగా అందుతాయని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్నం, ఉపాధ్యాయులు గొట్టెకనకయ్య, రఘుమూర్తి, ప్రవీణ్, రజిత పాల్గొన్నారు.



## నేడు మండల సర్వసభ్య సమావేశం

**జఫర్‌గడ్, ఆగస్టు17, ప్రభాతవార్త:**
జఫర్‌గడ్ మండల సర్వసభ్య సమావేశం గురువారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరుగతు ఒదని ఎంఈపీపీ రడపాక సుదర్శన్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లు, మండల వివిధ శాఖల సంబంధిత అధికారులు పూర్తి నివేదికలతో విధిగా సకాలంలో హాజరు కావాలని, సభను విజయవంతం చేయాలని కోరారు.

## సర్వాయిపాపన్న ఆశయాలు కొనసాగించాలి



**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు17, ప్రభాతవార్త:**
బహుజన నాయకుడు సర్దార్ సర్వాయిపాపన్న జయంతి సందర్భంగా బుధవారం స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో సొసైటీ అధ్యక్షులు గట్టు వెంకటయ్య పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాలులర్పించి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీకెజీకెఎస్ జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్యగౌడ్, మండల అధ్యక్షులు మాచర్ల రఘురాములు గౌడ్ పాల్గొని మాట్లాడారు. తాటికొండ, ఖిలాషాపురం, భువనగిరి గుట్టలపై శత్రు దుర్భేద్యమైన కోటలు ఏర్పాటుచేసి పాలన కొనసాగించిన ఘనత సర్వాయి పాపన్న దన్నారు. ఆయన బహుజన నాయకునిగా వారి అభివృద్ధికి పాటుపడ్డాడని పేర్కొన్నారు. ఆయన జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో బిక్షపతి, రమేష్, అబ్బయ్య, ఆంజనేయులు, రాజు, యాదగిరి, సత్తయ్య, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీడమ్‌ర్యాలీ నిర్వహించిన జర్నలిస్టులు

**రఘునాథపల్లి, ఆగస్టు17, ప్రభాతవార్త:**
భారత స్వాతంత్ర వజ్రోత్సవాల వేడుకల సందర్భంగా రఘునాథపల్లి మండల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలోబుధవారం మండలకేంద్రంలో మేముసైతం అంటూ జర్నలిస్టులు అందరు కలిసి జాతీయ జెండాలను చేతబూని జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోకల శివకుమార్, మాజీ జడ్పీటీసీ, జిల్లా రైతుసమన్వయ సమితి సభ్యుడు మారజోడురాంబాబు హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ స్థానిక బస్టాండ్ సెంటర్‌నుంచి ఖిలాషాపూర్ క్రాస్‌రోడ్డు వరకు 2కె ఫ్రీడం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎంపీపీ మేకల వరలక్ష్మీ, ఎంపీడీవో ఎండి.హాషీం, ఎంపీటీసీ పేర్ని ఉషా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్లరవిగౌడ్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఆకుల మహేష్, కార్యదర్శి రాసమల్లరాజు, కోశాధికారి కొన్నెసతీష్, సీనియర్‌పాత్రికేయులు మేకలరవి, దస్తగిరి, పి.రవి, సిహెచ్.కృష్ణమూర్తి, కె.రవి, ఎన్.శ్రీనివాస్, శివరాం,శ్రీనివాస్, మోదుగు శ్రీనివాస్, ఆర్.యాకస్వామి, స్వామి, అనిల్, రంజిత్, అజిత్, శివ, మల్లేశ్, జగన్ పాల్గొన్నారు.



## ఇంద్రమేగ్వాల్ హత్య స్వాతంత్ర్య వజ్రోత్సవాల మీద నెత్తుటి మరక

దళిత చిన్నారి మృతి మీద ప్రధానమంత్రి స్పందించకపోవడం విచారకరం – మాలభేరి రాష్ట్ర కన్వీనర్ పీక కిరణ్



**కాటారం, ఆగస్టు 17, ప్రభాతవార్త**

రాజస్థాన్‌లో మంచి నీళ్ల కుండలోని నీళ్లను తాగడనే నెపంతో దళిత చిన్నారి ఇంద్ర మేగ్వాల్‌ను అగ్రవర్ణ ఉపాధ్యాయుడు దారుణంగా కొట్టి చంపడాన్ని నిరసిస్తూ బుధవారం కాటారం మండల కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాలభేరి రాష్ట్ర కన్వీనర్ పిక కిరణ్, యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు మాట్లాడారు. కులం గురించి తెలిసే వయస్సు కూడా లేని దళిత చిన్నారి ఇంద్ర మేగ్వాల్ హత్య దేశానికి సిగ్గు చేటు అని అన్నారు. ఇంద్ర మేగ్వాల్ మృతి 75 ఏండ్ల స్వాతంత్ర్యం ఎవరి కోసం వచ్చినట్లు అని అన్నారు. ఇంద్ర మేగ్వాల్ కుటుంబానికి రాజాస్థాన్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం కలిసి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రధాన మంత్రి స్వాతంత్ర్య వజ్రోత్సవ ప్రసంగంలో దళిత చిన్నారి మృతిని ప్రస్తావించకపోవడం దారుణమని, వచ్చే 25 ఏండ్ల భారత ప్రయాణానికి సంబంధించి 5 అంశాలను ప్రస్తావించిన ప్రధానమంత్రి ఆ 5 అంశాల్లో సామాజిక సమానత్వం కుల నిర్మూలన లేకపోవడం సరైంది కాదని ప్రధానమంత్రి మోడికి సామాజిక సమానత్వం తీసుకరావాలనే ఆలోచన లేదని కుల వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్పష్టంగా అర్థమవుతోందని అన్నారు. దేశ వ్యాప్తంగా దళతుల మీద జరుగుతున్న హత్యలు అత్యాచారలు అకృత్యాలును అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, నేరస్తుల మీద ఉదాసీనంగా ఉండడం వల్ల ఇంద్ర మేగ్వాల్ మృతి చెందే దుస్థితి వచ్చిందని అన్నారు. 75ఏండ్ల స్వాతంత్ర్యం తరువాత కూడా దేశంలో అంటరానితనం పాటించడం దేశ ప్రతిష్టకు భంగం కలుగుతోందని అన్నారు. దీనికి పూర్తి బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలదే అని అన్నారు. అంటరానితనన్ని నిషేదిస్తూ అంబేద్కర్ రాసిన చట్టాలను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. దళితులకు రక్షణ కల్పించి, ఇంద్ర మేగ్వాల్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇంద్ర మేగ్వాల్ మరణం మీద నిర్లక్ష్యం చేస్తే జాతీయ సమస్యగా మారుతుందని అన్నారు. అని న్ని దళిత గిరిజన బలహీన వర్గాల సంఘాలను కలుపుకొని జాతీయ ఉద్యమాన్ని నిర్మిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బీసి సంఘాల నాయకులు మేడిపల్లి సందీప్, మొగిలి రాజుకుమార్, భూపెల్లి శివ ప్రసాద్, దుర్గం శంకర్, జోడు మల్లేష్, అడ్డూరు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు బియ్యం పంపిణీ చేసిన ఎంపిపి రాణీ బాయి రామారావు



**మహాదేవపూర్, ఆగస్టు 17, ప్రభాతవార్త**

మహాదేవపూర్ మండలంలోని పెద్దంపేట గ్రామంలోని వరద బాధితులకు బుధవారం ఎంపిపి బి. రాణి బాయి రామారావు బియ్యం, పప్పు దినుసులు పంపిణీ చేశారు.

జూలై మాసంలో కురిసన బారీ వర్షాలకు గ్రామం జలమయం అయిన సంగతి తెలిసిందే గ్రామంలోని 232 మంది వరద బాధితులకు ఒక్కోక్కరికి 8కేజిల బియ్యం 2 కేజిల పప్పు దినుసులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, సర్పంచ్ కుర న్నం సత్య, అర్. ఐ సౌభాగ్య వతి, కార్యదర్శి సృజన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో వజ్రోత్సవాలు

విద్యార్థులకు డ్రాయింగ్, పేయింటింగ్ పోటీలు




**మల్హార్‌రావు, ప్రభాతవార్త**

75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మండల కేంద్రమైన తాడిచర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం స్వాతంత్ర్య వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రాయింగ్. పేయింటింగ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో పలువురు విద్యార్థులు దేశ భక్తిని పొంపొందించే విధంగా అనేక రకాల చిత్రాలు గీసి దేశ భక్తిని చాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దేవరాజ్ మాట్లాడుతూ ఈ పోటీలు విద్యార్థుల సృజనాత్మతకు, ఆలోచనలకు దేశభక్తికి ఎంతగానో తోడ్పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రవిందర్, అధ్యాపకులు రవి, జయపాల్ ఉమామహేశ్వరి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రక్త దానం శిబిరంలో పాల్గొన్న ఎంపిపి బి రాణిబాయి రామారావు



**మహాదేవపూర్, ఆగస్టు 17, ప్రభాతవార్త**

స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందరర్భంగా ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరాన్ని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి ప్రారంభించారు. మహాదేవపూర్ మండల పరిషత్ సిబ్బంది 10 మంది రక్త దానం చేశారు. ఎంపిపి రాణిబాయి రామారావు, సిఈఓ శోభారాణి డిఎంఎచ్ఓ శ్రీరామ్, ఎంపిడిఓ శ ంకర్, ఎంపిఓ ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు. రక్త దానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు.

## డబల్ బెడ్‌రూమ్ లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు

బిఎస్పీ జిల్లా అధ్యక్షులు అల్లిక వెంకటేశ్వర్లు

**ఖమ్మంరూరల్ ఆగస్ట్ 17 ప్రభాతవార్త**

ఖమ్మంరూరల్ మండలం పోలేపల్లి గ్రామంలో ఇటీవల నిర్వహించిన డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని బిఎస్పీ జిల్లా అధ్యక్షులు అల్లిక వెంకటేశ్వర్లు ఆరోపించారు. బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన వారిని కాకుండా అనర్హులకు ఇళ్లు కేటాయించారని విమర్శించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లాటరీ పద్ధతిలో ఎంపిక చేయకుండా గ్రామసభలో ముందుగా తయారు చేసిన జాబితాను ప్రజల సమక్షంలో చదివి వినిపించి ఎంపిక చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వాస్తవాన్ని పరిశీలించి అర్హులకు న్యాయం చేయాలని, అనర్హులను అట్టి జాబితా నుండి తిరిగి గ్రామంలో గ్రామస్థుల సమక్షంలో గ్రామ సభ నిర్వహించి లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు.






## హింగే మహేందర్‌ను సన్మానించిన ఆరెకుల సంఘం నాయకులు



**చిట్యాల, ఆగస్టు 17, ప్రభాతవార్త**

రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా నియమించిబడిన రేగొండ మండలానికి చెందిన హింగే మహేందర్‌ను చిట్యాల మండల నాయకులు బుధవారం ఘనంగా సన్మినించారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతిల ఆశీస్సులతో అరె కులస్తులకు జిల్లా స్థాయిలో సముచిత స్థానం లభించడం అభినందనీయమని జిల్లా అధ్యక్షుడు వంచనగిరి వీరేశం, రాష్ట్ర నాయకుడు రంపిస రవీందర్, మండల అధ్యక్షుడు లాండే సాంబశివరావులు అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరి రాజేశ్వరరావు, లింగంపల్లి రమేష్, లటిక రాజు, ప్రవీణ్, రాజా వీరు, వీరన్న చందర్రావు, కుసుంభ సాంబయ్య, శోభన్, తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**చిట్యాల, ఆగస్టు 17, ప్రభాతవార్త**

ఓపెన్ టెన్త్ ఇంటర్ చదవడానికి ఓపెన్ స్కూల్ ద్వారా అడ్మిషన్లు చేసుకోవాలని కో ఆర్డినేటర్ బుర్ర సదయ్య అన్నారు. మండల కేంద్రంలోని జెడ్‌పిహెచ్ఎస్ ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్లు పొందడానికి ఈ నెల 31 వరకు గడువు ఉందని చెప్పారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పూర్తి వివరాల కోసం 9490005525 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## పగలు దొంగతనం చేస్తూ దిరికిన దొంగలు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

పట్టపగలు ఒక ఇంట్లో దొంగతనం చేస్తూ దొంగలు పట్టుబడిన సంఘటన లక్ష్మీపురం గ్రామంలో చోటు చేసుకుంది. లక్ష్మీపురం గ్రామంలో నాగిరెడ్డి ఇంట్లో వారి కుటుంబసభ్యులు పని మీద పొలానికి వెళ్ళిన సమయంలో వారింటి తాళాలు పాలగొడుతున్న ముగ్గురును పట్టుకుని దేహశుద్ధి చేయగా తాము దొంగతనానికే వచ్చినట్లు తెలిపారని స్థానికులు తెలియజేశ్వారు.

వీరు గ్యాస్‌పోయిలు రిపేర్ చేస్తామని వంకతో గ్రామాల్లో సంచరిస్తూ ఎవరూలేని ఇళ్ళను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలియజేశారు. దొంగతనానికి వచ్చిన దొంగలు తెలపిన వివరాల ప్రకారం ఒకరు గుంటూరు చెందిన వ్యక్తం,మరొకరు విజయ వాడకు చెందిన వ్యక్తి,మరొకరు భద్రాచలంకు చెందిన వ్యక్తిగా వీరు భద్రాచలంలో ఒక రూం తీసుకుని కిరాయికుంటూ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఒప్పుకున్నట్లు స్థానికులు తెలిపారు.

## పశుగ్రాసం అందజేత

**దుమ్ముగూడెం,ప్రభాతవార్త :**

ఇటీవల వరదల వల్ల రైతులు నిల్వ చేసుకున్న పశుగ్రాసం గోదావరి వరదల్లో కొట్టుకుపోవడంతో వరద ముంపు గ్రామాలలో ఉన్న పశువులకు పశుగ్రాసం కొరత ఏర్పడింది. దీంతో పశుసంవర్ధక శాఖ అధికారులు పర్ణశాల గ్రామపంచాయతీలోని రైతులకు పశుగ్రాసాన్ని సర్పంచ్ తెల్లం వరలక్ష్మి సమక్షంలో అందించారు. సర్పంచ్ వరలక్ష్మి మాట్లాడుతూ .. వరదల వల్ల పశుదాన కొరత ఏర్పడిందని ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకుని రైతులకు ఈ పశువుల దానను పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని, వరద ముంపు ప్రాంతాలలో అనేక పశువులు ఉన్నాయని, వాటిని పశుదానను పూర్తిస్థాయిలో అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి



**దుగ్గొండి, ఆగస్టు 17, ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజకీయాలకు అతీతంగా అభివృద్దే ద్యేయంగా ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో బుదవారం రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒడ్డరి కాలనిలో నిన్నటి వర్షానికి చిత్తడిగా మారుతున్న రోడ్డును పరిశీలించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు రోడ్డు మరమ్మత్తులతో పాటు గ్రామాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయ్యారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో పనులు చేస్తున్నారన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో 2004లో అభివృద్ధి కనిపిస్తుందన్నారు. పాలకులు 8 సంవత్సరాలు అధికారంలోకి వచ్చి ఏమి అభివృద్ధి జరగలేదన్నారు. గ్రామాల్లో రోడ్లను ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాగా మృతుల కుటుంబాలను పరామర్శించారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో గడ్డమీది విజయ్ మృతిచెందారు. బీసీ కాలనికి చెందిన కోటి మృతిచెందారు. మృతుల కుటుంబాలను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్, నాయకులు గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి, రాము, ప్రకాష్‌రెడ్డి, రడం రమేష్, పెంచాల సతీష్,రడం రాజేందర్, కొక్కుల మొగిళి, కోండ్ర సూరయ్య, కొమురయ్య, సందీప్, ఏరుకొండ కర్ణాకర్, కొమ్మగాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశువుదాన పంపిణీ



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన బూర్గంపహాడ్‌లోని ప్రాంతీయ పశువైద్యశాల ప్రాంగణంలో మండల పశువైద్యాధికారి డా.రవీందర్, డా.ఠాగూర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ నిధుల నుండి గోదావరి పవిత్ర ప్రాంతంలో గల పశుపోషణలకు ఉచిత పశువుదానను జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత పంపిణీ చేశారు. 18న సారపాక గ్రామపంచాయతీ వారికి, 22న నాగినేనిప్రోలు రెడ్డిపాలెం రైతులకు పశువు దాన పంపిణీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు వారికి సంబంధించిన పశువుల సంఖ్య ఆధారంగా దాన పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులందరూ తప్పనిసరిగా ఆధార్‌కార్డ్ తీసుకురావాలని తెలిపారు. గోదావరి ప్రభావిత ప్రాంతాలలో గల రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## దుర్గావాహిని శక్తిసాధన కేంద్రం ప్రారంభం



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

బూర్గంపహాడ్ మండలం రెడ్డిపాలెం గ్రామంలో బుధవారం విశ్వహిందూ పరిషత్‌లో యువతులు (అమ్మాయిలు) విభాగం అయిన దుర్గావాహిని శక్తి సాధన కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అర్చక పురోహిత్ సహ ప్రముఖ్ వోరుగంటి సురేష్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ .. నేటి సమాజంలో ఆడపిల్లలు ఎలాంటి విపత్కర పరిస్థితులను అయినా ఎదుర్కొనే విధంగా ఉండాలని, లవ్‌జీహాద్‌లను అడ్డుకునే విధంగా ఉండాలని, దానిలో భాగంగానే రెడ్డిపాలెం గ్రామంలో విశ్వహిందూ పరిషత్ యువతుల విభాగం అయిన దుర్గావాహిని శక్తిసాధన కేంద్రం ప్రారంభిస్తున్నామని, దీని ద్వారా కార్యకర్తలకు కరాటే, కర్ర సాము, సూర్యనమస్కారాలు, వ్యాయామాలు, యోగాసనాలు నేర్పించబడతాయని ఈ అవకాశాన్ని మండలంలో ఉన్న దుర్గావాహిని కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు, భాగ్యలక్ష్మి విభాగ్ దుర్గావాహిని సంయోజిక రేగడి స్వరశ్రీ, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యధ్యక్షులు అవులూరి శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, జిల్లా సహకార్యదర్శి గంగాధరి, సీత, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

75 స్వాతంత్ర్య దినోత్సవాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టా త్మంగా చేపట్టిన స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలలో భాగంగా సీఆర్‌పీఎఫ్, రోటరీ క్లబ్ ఆఫ్ రివెర్ సైడ్ భద్రాచలం ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు.ఈ రక్తదాన శిభిరాన్ని భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ప్రారంభించగా పట్టణ సీ.ఐ పి.నీగరాజురెడ్డి, సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ కమాండెంట్ కమల్, సిబ్బంది పాల్గొని రక్తదానం చేశారు.

## గాయకుడు రాజేందర్‌కు ఘన సన్మానం



**చెన్నారావుపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త**

మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన కవి గాయకుడు పడిదెం రాజేందర్‌కు ఘన సన్మానం జరిగింది. ఇటివలే తల్లి ఓ భారతమాత బానిస సెంకెళ్లతో బరించారు గుండెకోత అనే శీర్షికతో రాజేందర్ కవిత్వం రాశారు. ఇందుకు భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, అడీషనల్ కలెక్టర్ దివాకర్,జెడి స్వర్ణలత చేతుల మీదుగా సన్మానం పొంది ప్రశంసా పత్రం అందుకున్నారు. ఆయన రాసిన కవిత్వాల పట్ల వారు సంతోషం వ్యక్తం చేసి అభినందించారు.

## విద్యా యేవ విజ్ఞానం : బట్టు సాంబయ్య

**నల్లబెల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త**

నాటి పెద్దలు చెప్పిన సూక్తి విద్యా యేవ విజ్ఞానం అని విద్యతోనే ప్రతి మనిషికి అనేకమైన విజా ్ఞనం పెరుగుతుందని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి, ఉత్తమ సామాజిక సేవా సార్వభౌమ అవార్డు గ్రహిత బట్టు సాంబయ ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో శాఖ గ్రంధాలయం ఇన్‌చార్జి రాపాల లక్ష్మినారాయణకు బుదవారం అక్షర జ్ఞాన సత్యాలు అనే పుస్తకంతో పాటు పలు సాహిత్య పుస్తకాలు, మేదో సంపత్తిని పెంచే వివిధ రకాల పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ విజ్ఞానం పెంపొందించుకోవడానికి ఉపయోగపడే దేవాలయాలు గ్రంధాలయాలని అలాంటి గ్రంధాలయాలను నేటి యువత సద్వినియోగ పర్చుకొని పోటీ పరీక్షకు సంబందించిన పుస్తకాలను ఎంచుకొని ఆ పుస్తకాలలో ఉన్న సారాంశాలను కష్టపడి ఇష్టంగా చదువుకోవాలని ఆయన సూచించారు. ఎంతటి వారికైనా విద్యతోనే కావాల్సినంత విజ్ఞానం పెరుగుతుందని మానవాలికి లక్ష్యం చేరుకోవాలంటే కేవలం విద్యతోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. అనంతరం పలు పుస్తకాలను ఆయన గ్రంధాలయానికి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ పాఠకులు లెంకపల్లి మాజీ సర్పంచ్ గన్నెబోయిన చేరాలుగౌడ్, మామిండ్ల ఐలయ్య, చైల్డ్‌ఫండ్ కోఆర్డినేటర్ కుమారస్వామి, వికలాంగుల హక్కుల పోరాట సమితి, మండల అధ్యక్షుడు పులి రమేష్‌గౌడ్, సామల వీరన్న, ఒడెల రవి, లక్ష్మణ్, అరుణ, ఆకుల మధు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రంధాలయ పాటకులు బట్టు సాంబయ్యను అభినందించారు.



## దళిత విద్యార్థి హత్యపై స్పందించని కేంద్ర ప్రభుత్వం




**నర్సంపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త**

ప్రధాని నరేంద్రమోడి దళిత చిన్నారి హత్య సంఘటనపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా స్పందనే లేదని మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు దళితరత్న కల్లెపెల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ అన్నారు. బుదవారం పట్టణంలో బస్టాండ్ అమరవీరుల స్థూపం వద్ద కొవ్వత్తులతో ర్యాలీ నిర్వహించి మాట్లాడుతూ రాజస్థాన్‌లో ఓ దళిత విద్యార్థిని కొట్టి అతని చావుకు కారణమైన అగ్రకుల ఉపాధ్యాయుడిని కఠినంగా శిక్షించాలని విద్యార్థి ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. దళిత విద్యార్థి ఇంద్రకుమార్ మేఘవాల్(9) మరణం అగ్రకుల దుహంకారానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. విద్యార్థి నాయకుల సంఘాలు ప్రతినిధులు బుదవారం రాత్రి నిరసన తెలిపారు. కొవ్వత్తులు వెలిగించి ఇంద్రకుమార్‌పై నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ కాట్ల రాజశేఖర్, ఎంఆర్‌ఫిఎస్ జిల్లా కన్వీనర్ బొట్ల నరేష్, బిక్షపతి, బాబు, శేఖర్, లావణ్య, మాలతి, స్వప ్న, సుజాత, విజయ, కళ్యాణ్, కల్పన అనూష, నవ్య, శివాని, రాఘవి, ప్రవర్ష, లిఖిత, అఖిల, పూజిత, చైతన్య, కోమల సాగరిక తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణి



**చెన్నారావుపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త**

చెన్నారావుపేటలో మృతుల కుటుంబాలకు గురువారం బియ్యం పంపిణి చేశారు. గ్రామానికి చెందిన ఇరువురు వ్యక్తులు ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు బాదిత కుటుంబాలను టిఆర్‌ఎస్ మండల యువ నాయకుడు కంది కృష్ణచైతన్య పరామర్శించగా ఆయన ఆదేశాల మేరకు టిఆర్‌ఎస్ నాయకులు వారి కుటుంబాలకు 50 కిలోల చొప్పున బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, గ్రామ పార్టీ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య, కుసుమ నరేందర్, వరంగంటి సంతోష్, కుమారస్వామి పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి యువకుడు మృతి

**దుమ్ముగూడెం,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పర్ణశాల గ్రామపంచాయతీ పెరాయిగూడెం గ్రామానికి చెందిన బూటారి శ్రీను (29) అనే యువకుడు బుధవారం చేపల వేటకు వెళ్ళి వాగులో పడి మృతిచెందాడు. పర్ణశాల అడ్డరోడ్డు సమీపంలో సీతవాగు వద్ద ముగ్గురు వ్యక్తులు కలిసి చేపల వేటకు వెళ్ళారు. వాగులో చేపలను వేటాడుతుండగా గోదావరి వరద ప్రవాహం వాగులోకి ఎక్కువగా రావడంతో ప్రమాదవశాత్తు వాగులో పడిపోయాడు. ఎంత సేపటికి శ్రీను పైకి రాకపోవడంతో మిగతా ఇద్దరు వ్యక్తులు గ్రామస్తులకు సమాచారం అందించారు. వాగులో శ్రీను కోసం వెతకసాగి శ్రీను మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడు శ్రీనుకు భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు. జరిగిన సంఘటనపై దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సహకరించాలి

**- మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి**

*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 17, ప్రభాతవార్త:*

కార్మికుల అడ్డాను శ్రీనివాస టాకీస్ వద్ద నుండి రామ మందిరం ప్రాంతంలో ఉన్న భవన నిర్మాణ కార్మిక సంఘ భవనం వద్దకు మార్చడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులంతా తమ అడ్డాను మార్చుకొని ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సహకరించాలని ప్రారంభించుకున్న భవనానికి మౌలిక సదుపాయాల కోసం మున్సిపాలిటీ నుండి ఏర్పాటుచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, కమీషనర్ ప్రసన్నరాణి, పట్టణ సిఐ సతీష్ అధికారులు ఉపేందర్, కార్మిక సంఘ నాయకులు ఆకుల రాజు, శంకర్ మేస్త్రీ, సిబ్బంది, తదితరులు ఉన్నారు.




## క్రికెట్ పోటీల్లో గెలుపొందిన కమీషనర్ టీం

*మహబూబాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:*

స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో బుధవారం మున్సిపల్ చైర్మన్ రాంమోహన్ రెడ్డి టీం 11 మంది, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి టీం 11 మంది మధ్య క్రికెట్ పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ టీం టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకోగా ఓపెనర్ బ్యాట్స్‌మెన్‌గా చైర్మన్, వైస్ చైర్మన్ ఆడగా చైర్మన్ టీం 13 ఓవర్లకు 89 రన్స్ చేశారు. ఒక రన్ను తేడాతో మున్సిపల్ కమీషనర్ టీం గెలిచి విజయం సాధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ రాంమోహన్ రెడ్డి గెలుపొందిన కమీషనర్ టీంకు శుభాకాంక్షలు తెలిపారు.





## గుడుంబా, అంబర్, గుట్కా నిషేధంపై నడుం బిగించిన గ్రామస్తులు

**- రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన**

**- అధికారులకు కనువిప్పు కలగాలని వేడుకున్న ప్రజలు**

*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 17, ప్రభాతవార్త:*

ప్రభుత్వాలు ప్రజలకు హాని కలిగించే మత్తు పదార్థాలను ధ్వంసం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇస్తే దాని ప్రకారం ఏదో ఒక ప్రాంతానికి వెళ్లి అధికారులు గుడుంబా, అంబర్, గుట్కా ఇతర చట్టవిరుద్ధమైన నిషేధిత వస్తువులపై దాడులు నిర్వహించి సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తారు. అయితే బుధవారం మండలంలోని సింగారం గ్రామంలో మహిళలతో పాటు యువకులు, గ్రామస్తులు స్వచ్ఛందంగా గత కొంత కాలం నుండి గ్రామంలో విపరీతంగా గుడుంబా, అంబర్, గుట్కా అమ్మకాలు జరుగుతున్న నేపథ్యంలో దీంతో అనేక కుటుంబాలు రోడ్డున పడుతుందనే అసహనంతో ఒక్కసారిగా గ్రామస్తులంతా ఏకమై భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం సాక్షిగా గ్రామ పంచాయితీ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అలాగే గత వారం రోజుల్లో గుడుంబా తాగి ముగ్గురు వ్యక్తులు చనిపోవడం జరిగిందని అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని అందుకే మా ఊరిని మేమే కాపాడుకోవాలని నడుం బిగించడం జరిగిందని తెలిపారు.



## టీఆర్ఎస్ గుండాలు ఓర్వలేక ప్రజా సంగ్రామ యాత్రపై దాడి

**- బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యులు వి. రాజవర్ధన్ రెడ్డి**

*మహబూబాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడం కోసం రెండవ విడతగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్ర కొనసాగుతున్న క్రమంలో అధికార పార్టీ టీఆర్ఎస్ నాయకులు యాత్రకు వస్తున్న ప్రజా స్పందనను చూసి ఓర్వలేక దాడులు చేస్తున్నారని బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యులు వి. రాజవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే వాటిని రాష్ట్రంలో మేమే అమలు చేస్తున్నామని కేసీఆర్ ప్రభుత్వం చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా టీఆర్ఎస్ నాయకులు ఇలాంటి దాడులను మానకుంటే ప్రజలు సహించరన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపి యల్ది మల్లయ్య గౌడ్, మార్కెట్ మాజీ చైర్మన్ మాధవపెద్ది శశివర్ధన్ రెడ్డి, ముల్లంగి ప్రతాప్ రెడ్డి, రడబోతుల శ్రీనివాస్ రెడ్డి, ఓబిసి మోర్చ పట్టణాధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



## బండి సంజయ్ యాత్రపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

**- బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యులు వి. రాజవర్ధన్ రెడ్డి**

*తొర్రూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త:*

ఇటీవల ఉమ్మడి వరంగల్ జిల్లా దేవరుప్పల మండలంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్ర చేపడుతుండా కొంతమంది టీఆర్ఎస్ ముసుగులో గుండాలు దాడులకు పాల్పడితే ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడంపై బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యులు వి. రాజవర్ధన్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. బుధవారం డివిజన్ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సంగ్రామ యాత్ర పాలకుర్తి నియోజక వర్గంలో జరుగుతున్న క్రమంలో మహిళలపై కూడా దాడులకు పాల్పడడం హేయమైన చర్య అని, ప్రజలు టీఆర్ఎస్ నాయకులు పాల్పడుతున్న అరాచకాలను గమనిస్తున్నారని త్వరలో బుద్ధి చెప్పక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి పెదగాని సోమయ్య, నాయకులు పల్లె కుమార్, రంగు రాములు, యల్ది మల్లయ్య, శశివర్ధన్ రెడ్డి, రాంమోహన్ రెడ్డి, సురేష్, పులేందర్, శ్రీమాన్, రవిబాబు, పైండ్ల శ్రీనివాస్, రాజేష్, రాజ్‌కుమార్, నవీన్, తదితరులు ఉన్నారు.



మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## శ్రీనివాస్ రెడ్డి సేవలు మరువలేనివి

**- ఎంపీటీసి ముద్దం విక్రం రెడ్డి**

*తొర్రూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త:*

పాలకుర్తి నియోజకవర్గంలో బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసి మాజీ ఎంపీటీసి ముద్దం శ్రీనివాస్ రెడ్డి ఆశయాలు మరువలేనివని ఎంపిటీసి ముద్దం విక్రం రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో శ్రీనివాస్ రెడ్డి ఏడవ వర్ధంతి సందర్భంగా డివిజన్ కేంద్రంలోని ఆయన స్థూపం వద్ద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విజయ్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, అఖిల్ రెడ్డి, గుగులోతు ప్రవీణ్ నాయక్, దర్గయ్య, తదితరులు ఉన్నారు.



## నేడు మండల సర్వసభ్య సమావేశం

*మరిపెడ, ఆగస్టు 17, ప్రభాతవార్త:*

నేడు మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో మధ్యాహ్నం 1:30 ని॥లకు ఎంపీపి గుగులోతు అరుణ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కేలోతు ధన్‌సింగ్ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ హాజరవుతున్నారన్నారు. ప్రభుత్వాధికారులు తమ 3 నెలల ప్రగతి నివేదికలతో అదేవిధంగా మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు సకాలంలో హాజరు కావాలన్నారు.

## భట్టిని అడ్డుకోవడం అప్రజాస్వామికం

*గార్ల, ఆగష్టు17 ప్రభాతవార్త:*

ముప్పుకు గురైన గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలను పరామర్శించాడానికి సిఎల్పి నాయకులు భట్టి విక్రమార్క ఆద్వర్యంలో ముఖ్య నాయకులతో కలిసి వెళ్తున్న వారిని పోలీస్‌లతో అడ్డగింపు చర్యలకు టిఆర్ఎస్ ప్రభుత్వం పాల్పడటం అప్రజాస్వామక చర్యని మండల కాంగ్రేస్‌పాఇర్ట వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్ అన్నారు. పరామర్శలో భాగంగా సిఎల్పి నాయకులు భట్టి విక్రమార్క, ఏఐసిసి సెక్రటరి, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే పోడెం వీరయ్య, ఎమ్మెల్సి జీవన్‌రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర అద్యక్షులు అన్వేష్‌రెడ్డి,లను ముప్పు ప్రాంతాల ప్రజలను పరామర్శించకుండా అడ్డుపడి అర్ధరాత్రి వరకు కూడ ఎటువంటి అవకాశం ఇవ్వకపోవడం టిఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని ఆయన బుధవారం ఇల్లందు గెస్ట్‌హౌజ్ లో వారిని మర్యాదపూర్వకంగా కలుసుకొని అనంతరం ఆయన అన్నారు. మండల కాంగ్రేస్ పార్టి నాయకురాలు షంషాద్‌బేగం, సీతంపేట ఎంపిటిసి గుండెబోయిన నాగమణి, సిఎల్పి బృందాన్ని కలిసిన వారిలో ఉన్నారు.



## క్రీడలతో దేహాదారుడ్యం కలుగుతుంది

### ఎంపిపి,జడ్పిటీసి

**నెల్లికుదురు, ఆగష్టు 17,ప్రభాతవార్త**

క్రీడలతో దేహాధారుఢ్యం కల్గడంతోపాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని స్ధానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు,జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో 75వ స్వతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా చేపట్టిన ఆటల పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా పాల్గొని,స్ధానిక నాయకులు,అధికారులతో కలిసి ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శేషాద్రీ,ఎంఈఓ గుగులోతు రామునాయక్, స్ధానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి,ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్, వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,ఆదర్శ పాఠశాల ప్రిని స్పాల్ డాక్టర్ శ్రీనివాస్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సదానందం, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి రహిమాన్‌లతో పాటు విద్యార్దిని, విద్యార్థులు, పిఈటీలు తదితరులు పాల్గొన్నారు.



## సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి



**నర్సంపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త**

సర్దార్ సర్వాయిపాపన్న 372వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని గౌడ అఫిషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వరంగల్ జిల్లా కోశాధికారి అనంతుల రమేష్‌గౌడ్ తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు జరుగనున్న నేపథ్యంలో నర్సంపేట పట్టణంలో గౌడ అఫీషియల్ ప్రొఫేనల్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రామగాని సుధాకర్‌గౌడ్ అధ్యక్షతన గోపా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను గ్రామ గ్రామాన జరుపుకోవాలని తెలిపారు. గోపా ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమానికి గౌడ కులస్తులు హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డకొండ పవిత్రన్‌గౌడ్, వడ్లకొండ సతీష్‌గౌడ్, వడ్డకొండ రాజేష్‌గౌడ్, వడ్డకొండ శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లిన యువకుడు విద్యుత్ షాక్‌తో మృతి

**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త**

చేపల వేటకు వెళ్ళి ఓ యువకుడు విద్యుత్ షాక్‌తో మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పిండిప్రోలు గ్రామానికి చెందిన మల్లపల్లి నగేష్ (28) మేకల శ్రీకాంత్ పిండిప్రోలు గ్రామంలోని ఊరి చెరువు అలుగు వద్ద విద్యుత్ సహాయంతో చేపలు పట్టేందుకు ప్రయత్నించగా దగ్గర్లో ఉనన 11కేవీ లైన్‌కు విద్యుత్ వైర్‌ను తగిలించే క్రమంలో ఒక్కసారిగా విద్యుత్ షాక్ గురై మల్లెపల్ల నగేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మేకల శ్రీకాంత్ కొద్దిగా గాయాలు కాగా ఖమ్మంలో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స



పొందుతున్నాడు. మల్లెపల్లి సత్యనారాయణ, లక్ష్మీల దంపతులకు కుమారుడు నగేష్ కూతురు సృజన ఉండగా మల్లెపల్లి సత్యనారాయణ ఇద్దరు పిల్లలు చిన్న వయస్సులోనే ఆయన మృతి చెందగా అప్పటినుండి భార్య లక్ష్మీ ఇద్దరు పిల్లలను సాకుతూ పెంచి ఇద్దరికీ పెళ్ళి చేసింది. నగేష్‌కి 4సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. భార్య సరిత ఈ మధ్యనే రాఖీ పండుగకు పుట్టింటికి వెళ్ళి ఇంకా రాలేదు. ఈ క్రమంలోనే విద్యుత్ షాక్‌తో నగేష్ మృతి చెందడం గ్రామాల్లో విషాదఛాయాలు అలుముకున్నాయి. నగేష్ తోటి స్నేహితులతో ఎంతో స్నేహంగా ఉండే వాడని స్నేహితులు కుటుంబ సభ్యులు విలపిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. నగేష్ తల్లి లక్ష్మీ ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ రాఘవయ్య, సిబ్బంది సంఘటన స్ధలం చేరుకొని జరిగిన సంఘటన పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు





**కామేపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త:**

కామేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని గ్రామాల్లో సర్పంచ్ అజ్మీరా రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా ముమ్మరంగా బుధవారంపారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు. ఏపీజీవీబీ బ్యాంక్,ఎంపీడీవో,ఎమ్మార్వో, ఈజీఎస్, ఐకెపి మండల కార్యాలయాలలో హైపో క్లోరైడ్‌ను పిచికారి చేశారు. అనంతరం పీహెచ్‌సీ,అదనపు ఆరోగ్య ఉపకేంద్రంలో పంచాయితీ ట్రాక్టర్ డోజార్‌తో పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేశారు. హెల్త్ సబ్ సెంటర్‌కు నీటి సదుపాయం నిమిత్తం ఏర్పాటు చేసిన పైప్ పగలడంతో దానికి మరమ్మత్తులు పూర్తి చేశారు. అదే విధంగా మన ఊరు -మన బడి కార్యక్రమంలో భాగంగా కామేపల్లి స్కూల్ లో అభివృద్ధి పనులను సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఆయా కార్యక్రమాలను పంచాయితీ సెక్రటరీ పెండ్ర అనిల్ కుమార్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం ,స్కూల్ చైర్మన్, ఉపాధ్యాయులు, పంచాయితీ సిబ్బంది, స్ధానికులు తదితరులు పాల్గొన్నారు.

## లంచం కేసులో అప్పటి సర్వే ఇన్‌స్పెక్టర్‌కు నాలుగేళ్ల కఠిన కారాగార శిక్ష

**తల్లాడ, ఆగష్టు 17, ప్రభాతవార్త**

తన భూమి సర్వే చేసి పంచనామా, సర్వేమ్యాప్ ఇవ్వడానికి రూ. 30వేల లంచం డిమాండ్ చేసిన కేసులో హైదరాబాద్‌లోని నాంపల్లి ఎసిబి కోర్టు అప్పటి సర్వే ఇన్సపెక్టర్‌కు నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష, పదివేలు జరిమానా విధించి తీర్పు ఇచ్చింది. తల్లాడలోని 92.93 సర్వే నంబర్‌కు సంబందించి మునుకూరి అప్పిరెడ్డి అత్తకి సంబందించిన భూమి సర్వే చేసి సర్వే రిపోర్టు పంచనామాకు దరఖాస్తు చేయగా నివేదిక ఇచ్చేందుకు ఖమ్మం అప్పటి ఎడి సర్వే అండ్ లాండ్ కార్యాలయంలో సర్వే ఇన్సపెక్టర్‌గా పనిచేసిన బొల్లు శ్రీనివాసరావు రూ. 30వేలు డిమాండ్ చేయగా అత్తవైపు నుండి అల్లుడు మునుకూరు అప్పిరెడ్డి ఎసిబి అధికారులను ఆశ్రయించగా పథకం ప్రకారం ఖమ్మం కలెక్టరేట్ ఆవరణలో అప్పిరెడ్డి నుండి సర్వే ఇన్సఫెక్టర్ డబ్బులు తీసుకుం టుండగా అప్పటి ఎసిబి డిఎస్‌పి టిపి విఠలేశ ్వర్, సిఐ జనార్దన్‌లు సిబ్బందితో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని నిందితుడ్ని హైదరాబాద్ రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా కేసు ట్రెయిల్‌ను పరిక్షించిన ఎం శ్రీనివాస్‌ను, కోర్టు కానిస్టేబుల్ ఎం శ్రీనివాసాచారిని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కవితను ఖమ్మం ఎసిబి డిఎస్పీ ఎస్ సూర్యనారాయణ అభినందించారు.

# తొర్రూరు వార్త

## పేదలకు ఆసరగా సిఎం సహాయనిధి



**పెద్దవంగర,ఆగష్టు 17,ప్రభాతవార్త**

ప్రాణాంతక వ్యాధులు,దీర్ఘకాలిక జబ్బులతో బాదపడుతున్న పేదలను సిఎం సహాయనిధి ద్వారా ప్రభుత్వం అదుకుంటుందని మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సాయ సహాకారాలతో గట్లకుంట, కొరిపల్లి,కాన్వాయిగూడెం గ్రామాలకు చెందిన గిరాగాని రమేష్‌కు 39 వేలు,చిట్యాల శ్రీలతకు 55వేలు,మాస్టర్ ఎన్ మనోజ్‌కు 40 వేలు,చెన్న లావణ్యకు 60 వేల రుపాయాల చెక్కులను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద,మధ్య తరగతి ప్రజలకు సిఎం సహాయనిధి వరంగా మారిందన్నారు.సిఎం కేసీఆర్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పాలకుర్తి యాదిగిరి రావు,మాజీ ఏఎమ్‌సి చైర్మన్ కేతిరెడ్డి సోమనర్శింహారెడ్డి,మండల పార్టీ ఉపాధ్యాక్షుడు బానోతు వెంకన్న నాయక్,మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, మాజీ ఎఫ్ఏసిఎస్ వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, సర్పంచ్ గాజుల శోభప్రసాద్, మండల కోఆప్షన్ మెంబర్ ముజీబుద్ధిన్, నాయకులు ఈరెంటి శ్రీను, వెంకట్ రెడ్డి,పూర్ణచందర్,వీరారెడ్డి,బాలు నాయక్,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న అడుగు జాడల్లో నడవాలి



**పెద్దవంగర,ఆగష్టు 17,ప్రభాతవార్త**

బహుజన వీరుడు సర్వాయి పాపన్న అడుగు జాడల్లో నడవాలని ఆయన ఆశయాలను కొనసాగించాలని కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు అనపురం రవి కోరారు.ఆయన 372వ జయంతిని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలో సర్ధార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి రోజులపై తిరుగుబాటు చేసి బహుజనులకు అండగా నిలబడి పోరాట పటిమతో గెలిచినట్లు పేర్కొన్నారు.ఆయన ఆశయ సాధన కోసం పనిచేస్తూ ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం హర్షనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘ సభ్యులు అనపురం సుధాకర్, లక్ష్మినారయణ, కమాలాకర్, వీరన్న, యాకయ్య, వెంకటరామణ, మల్లయ్య, సాయి, చంద్రయ్య, అంజయ్య, మధర్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫస్ట్ఇయర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**భద్రాచలం, ప్రభాతవార్త :**

పట్టణంలోని సంక్షేమ గురుకుల బాలుర డిగ్రీ కళాశాల మణుగూరులో డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దోస్త్ ద్వారా ధరఖాస్తు చేసుకోవ డానికి అవగాహన సదస్సు ఈ నెల 18 నుండి 19వ తేదీలలో నిర్వహించ బడునని పిఓ గౌతమ్ పోట్రు తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన గిరిజన బాలురు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గిరిజన విద్యార్థులకు ప్రత్యేకంగా దోస్త్ రెండవ దశలో ధరఖాస్తు చేయబడునని, ఈ కళాశాలలో ఉచిత విద్య వసతి ఇతర సదుపాయాలు ఉన్నాయన్నారు.

# సర్కార్ బడిలో మధ్యాహ్న భోజనం బంద్

## ఇంటి నుండే అన్న తెచ్చుకుంటున్న విద్యార్థులు

## నాయకపల్లిలో వెలుగు చూసిన వైనం

*గూడూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలలో పాలకులు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మధ్యాహ్నభోజనం పథకంలో అపశృతులు దొర్లుతున్నాయి. నిధులు అందలేదన్న నెపంతో మధ్యాహ్నభోజనం వండి పెట్టేవారు అసహనానికి గురవుతున్న తరుణంలో సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఎదురవుతున్నది. మండలంలోని ఓ పాఠశాలలో ఏకంగా మూడు రోజులుగా మధ్యాహ్నభోజనం వండి వడ్డించడం నిలిచిపోయింది. ఈ పరిస్థితి మండలంలోని నాయకపల్లి ప్రాథమికోన్నతపాఠశాలలో చోటు చేసుకుంది. ఈ పాఠశాలలో మహిళా పొదుపు సంఘాల పక్షాన ప్రతిరోజు వంట వండి పెట్టే జనగం కొమురయ్య అనే వ్యక్తి పలు కారణాలు చూపుతూ తాను వంట చేయలేనని చేతులెత్తేయడంతో ఆ పాఠశాల విద్యార్థులకు ఆ పాఠశాల నుండి మధ్యాహ్నభోజనం కరవైంది. దీంతో మూడు రోజులుగా తమ ఇండ్ల నుండే లంచ్‌బాక్సులు తెచ్చుకొని తింటున్నారు. పాఠశాలలో ఈనెల 11 నుండి కొమురయ్య తన పని మానుకోగా పాఠశాల హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు రెండురోజుల పాటు వేరే వారితో వంట చేయించి విద్యార్థులకు పెట్టించినప్పటికీ స్వాతంత్ర్యదినోత్సవం తర్వాత ఈనెల 16 నుండి పాఠశాలలో పూర్తిగా మధ్యాహ్నభోజనం వండి వడ్డించడం నిలిచిపోయింది. పాఠశాలలో 78 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా వారికి మధ్యాహ్నభోజనం అందకుండా పోయింది. గత ఐదు నెలలుగా తమకు బిల్లులు, 9నెలలుగా వేతనాలు రాని కారణంగా స్వంతంగా పెట్టుబడి పెట్టి వంట చేసి పెట్టలేమని మధ్యాహ్నభోజన ఏజెన్సీ వారు మానుకున్నట్లు హెచ్‌ఎం యాకయ్య తెలిపారు. గత నెల రోజుల నుండే భోజనం వండి పెట్టడం మానేస్తామని చెపుతుండడంతో సర్పంచ్, ఎస్‌ఎంసి చైర్మన్, గ్రామపెద్దల సమక్షంలో పొదుపు సంఘాల మహిళలతో మాట్లాడి సముదాయించే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. తాత్కాలికంగా నిర్వహణ నిమిత్తం ఎక్కడైనా అప్పుగా ఇప్పించి బిల్లులు రాగానే తీసుకుంటామని చెప్పినా వారు అంగీకరించలేదని తెలిపారు. కాగా మండలంలోని దాదాపు అన్ని పాఠశాలల్లో మధ్యాహ్నభోజన బిల్లులు ఐదు మాసాలుగా రావడంలేదని తెలిసింది. వారి వేతనాలు కూడా గత అక్టోబర్ మాసం నుండి నిలిచిపోయినట్లు చెపుతున్నారు. నాయకపల్లి పాఠశాలలో మాదిరిగా మిగితా పాంశాలల్లో కూడా ఇదే పరిస్థితి రాకుండా అధికారులు అప్రమత్తం కావాలని, పెండింగ్ బిల్లులు ఇప్పించి మధ్యాహ్నభోజనం పథకం నిర్విఘ్నంగా కొనసాగేలా చూడాలని మండల ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.




## ముగిసిన తీజ్ ఉత్సవాలు

### ఘనంగా నిమజ్జనోత్సవం

*గూడూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త*

గూడూరులో గత తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్న తీజ్ ఉత్సవాలు బుధవారం నాటితో ముగిసాయి. తీజ్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో పట్టణ బస్టాండ్ సెంటర్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్ద తీజ్ వేడుకలను కొనసాగించారు. లంబాడ గిరిజన సాంప్రదాయ రీతిలో తొమ్మిదిరోజుల పాటు తీజ్ బుట్టలకు పూజలు నిర్వహించారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం నిమజ్జనోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈవేడుకల్లో మహబూబాబాద్ ఎంపి మాలోతు కవిత, ఎమ్మెల్యే సతీమణి సీతామహాలక్ష్మి ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని సందడి చేసారు. ముగింపు వేడుకకు ముందు వేదిక వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో అతిథులు మాట్లాడుతూ తీజ్ ఉత్సవ ప్రాధన్యతను వివరించారు. ప్రతి వర్షాకాలంలో ఈవేడుకలు నిర్వహించడం అనాదిగా ఆనవాయితీగా వస్తున్నదని, పెళ్లి కాని యువతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే తీజ్ బుట్టలను పవిత్రంగా తొమ్మిది రోజుల పాటు పూజించి నిమజ్జనం చేస్తారని తెలిపారు. అనంతరం సాధువులు వేదిక వద్ద పూజలు నిర్వహించగా తీజ్ బుట్టలను వేడుకకు హాజరైన వారందరూ తలలపై ధరించి డప్పు నృత్యాలు, డిజె సాంగ్స్ సందడి మధ్య ఊరేగింపుగా పట్టణ శివారులోని పాకాలవాగుకు తరలి వెళ్లారు. ఈవేడుకల్లో అతిథులు కొద్దిసేపు ఉండి వెళ్లిపోగా లంబాడ గిరిజన యువతీయువకులు, మహిళలు, తీజ్ ఉత్సవ కమిటి ప్రతినిధులు, నాయకులు పాకాలవాగు వరకు వెళ్లి తీజ్‌లను వాగులో నిమజ్జనం చేసారు. ఈవేడుకల్లో ఎంపిపి బానోతు సుజాతమోతీలాల్, సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి, ఎంపిటిసి కిషన్, తహసిల్దార్ అశోక్‌కుమార్, సిఐ కాశీరాం, వైస్‌ఎంపిపి వీరన్న, వేణుగోపాల్‌రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, ఉత్సవ కమిటి అధ్యక్షుడు ధర్మానాయక్, భరత్‌నాయక్, సురేష్‌నాయక్, మాజీ సర్పంచ్ మోతీలాల్, వాల్యానందగురుస్వామి, పూల్య, సమ్మక్క, సోములతో పాటు పలువురు టిఆర్‌ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

*గార్ల, ఆగస్టు17 ప్రభాతవార్త:*

ఈనెల24, 25తేదీలలో సిపిఐ జిల్లా 2వ మహాసభల సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు, వైస్‌ఎంపిపి కట్టెటోయిన శ్రీనివాస్ కోరారు. బుధవారం స్థానిక పార్టి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా కెసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కల్లబొల్లి మాటలతో కాలం వెళ్ళదీస్తు ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. వామపక్షాల ఆధ్వర్యంలో ఆనాడు పోరాడి సాధించుకున్న ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తు కేంద్రప్రభుత్వం అదేతోవలో నడుస్తుందని, ఒకవైపు వంటగ్యాస్, నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు పెరిగిపోవడంతో సామాన్యుడు బ్రతుకు ఆర్థికంగా చిందరవందరంగా మారి ఒదని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు తలపెడుతున్న ప్రజావ్యతిరేక విధానాలపై పాఇర్ట ఆధ్వర్యంలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని, ఈమహాసభలకు అధికసంఖ్యలో కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి జంపాలవెంకన్న, సహాయకార్యదర్శి సోమనబోయిన కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు కట్టెబోయి3న భిక్షమయ్య, కోటేశ్వరి, వెంకటనర్సమ్మ, సపావట్ నరేష్, సోమబోయిన శివ, తదితరులున్నారు.







## మృతురాలి కుటుంబానికి సాయం

*గంగారం, ఆగస్టు 17, ప్రభాతవార్త*

మండలంలోని చింతగూడెం సర్పంచ్ సూరయ్య భార్య చంద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కూనూరి అశోక్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి ఆర్థికసాయం అందజేసారు. ఈమేరకు బుధవారం జరిగిన దశదిన కర్మ సందర్భంగా సర్పంచ్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.15వేలు ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో అశోక్‌తో పాటు ప్రతాపని సంతోష్, పల్లె సురేష్, మాదారపు సతీష్, అడ్డగట్ల కిషన్, సువర్ణపాక కన్నయ్య, గిరగాని రవి పాల్గొన్నారు.



## హక్కుల సాధనకోసం ఐక్యపోరాటాలకు సిద్ధంకావాలి

*గార్ల, ఆగస్టు17 ప్రభాతవార్త:*

గిరిజన హక్కుల సాధన కోసం గిరిజనులందరు ఐక్యమై పోరాటాలతో సాధించుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు భూక్య హరినాయక్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్2 నుండి 5వరకు హైదరాబాద్‌లో జరుగనున్న ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ సమావేశాలు, జాతీయ సెమినార్ కరపత్రాలను మండల కమిటి ఆధ్వర్యంలో స్థానికంగా ఏర్పాటు చేసిన ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు శతాబ్దాలుగా అడవిని కాపాడుకుంటు వస్తున్న గిరిజనులే దేశానికి నిజమైన వారసులన్నారు. అడవిపై సంపూర్ణ హక్కులు గిరిజన జాతీకే ఉంటుందని అన్నారు. అడవుల్లోని విలువైన ఖనిజసంపదను బడా కార్పోరేటర్లకు కట్టబెట్టాలని చూస్తున్నట్లు ఆయన ఆరోపించారు. రాజకీయాలకు అతీతంగా జరుగనున్న ఆదివాసీ జాతీయ సమావేశాలకు గిరిజనులు, శ్రేయోభిలాషులు సహాయ, సహకారాలను అందించి జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు మాళోత్ శాంతికుమార్, భూక్య శివకృష్ణ, లకావత్‌శ్రీను, పవన్, గుగులోత్ మంగమ్మ, తదితరులున్నారు.




## సర్ధార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాల్లో పాల్గొనాలి

*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 17, ప్రభాతవార్త:*

ఈ నెల 18న కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొనాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నారాయణ స్వామి బుధవారం ఒక ప్రకటన ద్వారా కోరారు. ఈ జయంతి ఉత్సవాలలో గౌడ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

# ఎంజీఎంలో రక్తదాన శిబిరం

**-ప్రారంభించిన మంత్రి, జిల్లా కలెక్టర్, నగర మేయర్**

**-యువతలో జాతీయత భావం పెంపొందాలి**





**పోచమ్మమైదానం, ఆగష్టు 17, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అధికార యంత్రాంగం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల సందర్భంగా బుధవారం వరంగల్ జిల్లా ఎంజీఎం ఆస్పత్రిలోని అకాడమిక్ హాల్‌లో పెద్ద ఎత్తున రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిధులుగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి, మహానగర పాలక మేయర్ గుండు సుధారాణి కలిసి రక్తదాన శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు పెద్ద ఎత్తున విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొని జాతీయ భావం ఉట్టిపడేలా, దేశభక్తిని చాటే విధంగా రక్తదాన శిభిరంలో భారీగా పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే భారత దేశ ఔన్నత్యాన్ని చాటే విధంగా దేశ పురోగతిలో ప్రజలు భాగస్వాములు కావాలని ముఖ్యంగా దేశభక్తితో స్వాతంత్ర్య వజ్రోత్సవ కార్యక్రమాల్లో యువత ముందుండాలని వారు పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిభిరంలో సుమారు 75 మందికిపైగా రక్తదాతలు ఉచితంగా రక్తదానం చేశారని జిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీ కోట శ్రీవాత్సవ కోట, శ్రీవాస్తవ, కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్, కార్పోరేటర్లు ఆకుతోట రామ తేజస్వినీ శిరీష్, సురేష్ కుమార్ జోషి, బస్వరాజు కుమారస్వామి, బస్వరాజు శిరీష శ్రీమాన్, మాజీ కార్పోరేటర్ యెలుగం శ్రీనివాస్, వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ, ఎంజీఎం సూపరింటెండ్ డాక్టర్ వి. చంద్రశేఖర్, కేఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్, బ్లడ్ బ్యాంక్ మోటీవేటర్ కళ్యాణి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఫిజిథెరపిస్ట్ డాక్టర్ నర్సింహారెడ్డి, హెల్త్ సూపర్వైజర్ పాలకుర్తి సదానందం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఎంజీఎం ఉద్యోగులు, టీఎన్‌జీఓస్ జిల్లా అద్యక్షులు గజ్జెల రామ్ కిషన్, కోల రాజేష్ కుమార్ గౌడ్, వేణుగోపాల్, వివిధ ప్రభుత్వాల శాఖల ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## క్రీడలను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్

**జనగామ టౌన్, ఆగస్టు17, ప్రభాతవార్త:**
స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా జిల్లాకేంద్రంలోని మినీస్టేడియంలో ఏర్పాటుచేసిన క్రీడలను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య బుధవారం సందర్శించి పర్యవేక్షించారు. కబడ్డీ క్రీడకు టాస్‌వేసి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. మినీస్టేడియంలో జరుగుతున్న వాలీబాల్, కబడ్డీ క్రీడలను పరిశీలించి అనంతరం స్టేడియంలో బ్యాడ్మింటన్ ఆడారు. ఈ కార్యక్రమంలో డీసీపీ సీతారాం, అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జడ్పీ సీఈవో విజయలక్ష్మీ, డీఆర్‌డీఏ పీడీ జి.రాంరెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంట నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

**మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 17, ప్రభాతవార్త:**



రైతులు సాగు చేస్తున్న వివిధ రకాల పంటల నమోదు కార్యక్రమ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా వ్యవసాయాధికారి బి. ఛత్రునాయక్ అన్నారు. బుధవారం మండలంలోని దర్గా తండ గ్రామ పంచాయితీతో పాటు ఈదులపూసపల్లిలో రైతులు సాగుచేసిన వరి పొలాన్ని రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి రైతుకు సంబంధించిన భూమి సర్వే నెంబర్ల ప్రకారం ప్రతి పంటను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని, రైతులను స్వయంగా కలిసి సాగుచేసే పంటలను క్షేత్ర స్థాయిలో అధికారులకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎస్. తిరుపతి రెడ్డి, ఏఈవో సాయి చరణ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బేస్‌బాల్‌కు సన్‌రైజర్స్ స్కూల్ విద్యార్థి ఎంపిక

**ములుగు టౌన్, ఆగష్టు 17, ప్రభాతవార్త**
మెదక్ జిల్లా గజ్వేల్‌లో జరిగిన జాతీయ స్థాయి బేస్‌బాల్‌కు ఎంపికలో సన్‌రైజర్స్ స్కూల్ విద్యార్థి జాటోత్ అజయ్ ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ పెట్టెం రాజు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 23 నుండి 28 వరకు జరిగే మహారాష్ట్రలో జరుగబోయే జాతీయస్థాయి బేస్‌బాల్ జట్టులో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అజయ్‌ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో పీఈటీ సురేష్, డైరెక్టర్ భరత్, వైస్ ప్రిన్సిపాల్ బల్గూరి జనార్ధన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణాలను నిలబెట్టాలి

**- మహానుభావుల ప్రాణత్యాగాల ఫలితమే దేశానికి స్వాతంత్ర్యం**

**- రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే, కలెక్టర్**



**ప్రతినిధి, ప్రభాతవార్త, మహబూబాబాద్:**
ప్రేమానురాగాలతో బ్రతుకుతూ రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారి ప్రాణాలు నిలబెట్టాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలో జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన రక్తదాన శిభిరంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ కె. శశాంకతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రక్తదానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో మంది మహానుభావులు వారి ప్రాణత్యాగాల ఫలితంగానే స్వతంత్ర్యం రావడం జరిగిందని, మనమందరము కలిసికట్టుగా ఉండాలన్నారు. మహాత్మా గాంధీ స్వచ్ఛభారత్ ఉండాలని, ఆకలిచావులు ఉండకూడదని, తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్టలు, ఉండడానికి ఇల్లు ఉండాలని ఆలోచించిన మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్ ఎందరో మహనీయుల త్యాగఫలితంగా వచ్చిన భారతదేశంలో వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, వివిధ శాఖల అధికారులు సన్యాసయ్య, డా॥ హరీష్ రాజ్, డా॥ వెంకట్రాములు, శ్రీనివాస్ రెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు వరప్రసాద్, అంబరీష, సుధీర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



## మినీ స్టేడియంలో కబడ్డీ, వాలీబాల్ పోటీలు ప్రారంభం

**జనగామ, ఆగస్టు17, ప్రభాతవార్త:**
స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా గ్రామస్థాయి, మండలస్థాయిలలో నిర్వహించిన క్రీడలను బుధవారం జిల్లాకేంద్రంలోని మినీస్టేడియంలో జిల్లా యువజన పర్యాటక క్రీడల శాఖ అధికారి గోపాల్‌రావు, జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, జిల్లా పరిశ్రమల అధికారి రమేష్ హాజరై క్రీడలను ప్రారంభించారు. స్టేడియంలో వాలీబాల్, కబడ్డీ క్రీడలను ఏర్పాటుచేయగా నర్మెట, లింగాలఘణపురం మండలాలకు చెందిన జట్ల క్రీడాకారులు వాలీబాల్ క్రీడలలో పాల్గొన్నారు. జనగామ, బచ్చన్నపేట మండలాల క్రీడాకారులు కబడ్డీ క్రీడల్లో పాల్గొన్నారు. కబడ్డీ క్రీడలకు క్రీడల అధికారి గోపాలరావు టాస్‌వేసి ప్రారంభించారు. అంతకుముందుగా క్రీడాకారుల పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ క్రీడలను ఆయా పాఠశాలలకు చెందిన పీఈటీలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా యువజన పర్యాటక క్రీడల అభివృద్ధి శాఖ అధికారి గోపాల్‌రావు, జిల్లా విద్యాధికారి రాము, జిల్లా పరిశ్రమల అధికారి రమేష్, జిల్లా పౌరసంబంధాల అధికారి శ్రీనివాసరావు, పీఈటీలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం... మహాదానం...

**జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య**



**ములుగు, ఆగస్టు 17, ప్రభాతవార్త :**
రక్తదానం మహాదానమని, ప్రాణదానమని ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ములుగు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో బుధవారం మెగా రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు. ఈ శిభిరానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రమాదాల్లో ఉన్న వ్యక్తులకు ప్రాణం పోయాలని తెలిపారు. రక్తదాన శిబిరంలో ప్రభుత్వ శాఖలకు చెందిన రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్ శాఖ, విద్యాశాఖ, ఆరోగ్యశాఖలు చెందిన దాతలు, ఉత్సాహవంతులైన యువకులు సుమారు 80 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన దాతలకు సర్టిఫికేట్లు అందించడంతో పాటు వారికి ఓఆర్ఎస్ ద్రవం, పండ్లు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య, ఆసుపత్రి సూపరిండెంట్ డా. జగదీష్, డెమె తిరుపతయ్య, సిహెచ్. దుర్గారావు, ఇ. సంపత్, భాస్కర్, తిరుపతి రెడ్డి, బ్లడ్ బ్యాంకు టెక్నీషియన్ క్రిష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.